ప్రజాశక్తి
బుధవారం 26 మార్చి 2025 8 పేజీలు
గుంటూరు పల్నాడు

కాన్పు లేదు.. కోతలే..

- ప్రైవేటు ఆస్పత్రుల్లో 90 శాతానికి పైగా సిజేరియన్లు
- జిల్లా గణాంక అధికారి పరిశీలనలో విస్తుపోయే వాస్తవాలు
- వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు నివేదిక

ఇటీవల తెనాలిలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో రికార్డులను తనిఖీ చేస్తున్న బృందం

ప్రజాశక్తి - తెనాలి

ప్రైవేటు వైద్యశాలలో సాధారణ కాన్పుల జాడ లేకుండా పోయింది. దాదాపు 90 శాతానికి పైగా అన్నీ ఆపరేషన్లే. ప్రభుత్వ వైద్యశాలలతో పోల్చితే ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాల ధన దాహం ఇట్టే స్పష్టమవుతోంది. ఈ పరిణామాలపై వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇటీవల ఆ శాఖ జిల్లా గణాంకాధికారి ఊటుకూరి వనజ సారథ్యంలో పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రుల రికార్డులను తనిఖీ చేశారు. సిజేరియన్‌లకు సంబంధించి సరైన రికార్డులు కూడా లభించకపోవడంతో ఆమె తీవ్ర అసంతృప్తికి గురైనట్లు తెలిసింది.

వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను ఈనెల 23న జిల్లా గణాంక అధికారి వనజ తనిఖీలు చేశారు. ఆమెతో పాటు జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ కె.విజయలక్ష్మి, తెనాలి జిల్లా ఉపవైద్యాధికారిణి ఇ అన్నపూర్ణ, గుంటూరు జిల్లా వైద్యశాలకు చెందిన ఇద్దరు గైనకాలజిస్టులు, ఒక అనస్తీషియా వైద్యులు తనిఖీ బృందంలో ఉన్నారు. ఈ బృందం వడ్లమూడి డివిసి హాస్పిటల్‌తో పాటు, పట్టణంలోని రాజ సీత నర్సింగ్ హోమ్, వి కార్డియాక్ హాస్పిటల్, జెకె హాస్పిటల్ ఇలా మొత్తం 19 వైద్యశాలలలో రికార్డులను పరిశీలించారు. ఏ ఆసుపత్రిలో చూసినా సాధారణ కాన్పుల జాడే లేదన్నది సమాచారం. సామాన్యులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. వైద్యశాలలో ఒక రేటు నిర్ణయించి మరీ కాన్పులకు ప్రైవేట్ వైద్యులు దోచేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. మరో విషయం ఏమిటంటే వాస్తవ ప్రసవ గడువు కంటే ముందే ముహూర్తాలు, మంచి రోజులు చూసి మరీ ఆపరేషన్ ద్వారా కాన్పులు చేస్తున్నారంటే పరిస్థితి ఎంత దిగజారిపోయిందో అర్థమవుతుంది.

అధికారుల పర్యవేక్షణ, తనిఖీలు నామమాత్రమే

ఈ పరిస్థితులను కట్టడి చేయాల్సిన అధికారులు నామమాత్రపు తనిఖీలతో కాలం వెళ్లదీస్తున్నారు. 2లో

ధర్నాలో మాట్లాడుతున్న పాశం రామారావు

అప్పుడు అందరికీ.. ఇప్పుడు కొందరికంటూ..

- ప్రభుత్వ భూముల్లో ఇళ్లేసుకుని నివాసం ఉంటున్న 22 వేల కుటుంబాలకూ ఇళ్ల పట్టాలివ్వాల్సిందే
- రాజధానిలో స్థలాలు రద్దు చేసిన వారికి సొంతూళ్లలో ఇవ్వాలి
- టిడ్కో ఇళ్ల లబ్ధిదార్ల రుణాలు రద్దు చేయాలి
- ఎమ్‌టిఎంసి ఎదుట ధర్నాలో సిపిఎం - కమిషనర్‌కు వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గంలో వివిధ రకాల భూముల్లో ఇళ్లేసుకుని నివాసముంటున్న పేదలందరికీ పట్టాలివ్వకుంటే మరిన్ని ఉధృత ఉద్యమాలు చేస్తామని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రల్లో బృందం దృష్టికి ప్రజల తీసుకొచ్చిన సమస్యల పరిష్కారం కోసం మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయం (ఎమ్‌టిఎంసి) ఎదుట మంగళవారం ధర్నా చేపట్టారు.కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్ అధ్యక్ష వహించగా రామారావు మాట్లాడుతూ మంగళగిరి ప్రాంతంలో పేదలకు ఇళ్ల స్థలాల కోసం కమ్యూనిస్టుల పోరాడి 40 వేల కుటుంబాలతో అనేక కాలనీలు ఏర్పాటు చేశారని, 20 వేలకు పైగా ఇళ్ల పట్టాలు కూడా ఇప్పించారని చెప్పారు. తనను గెలిపిస్తే ప్రభుత్వ భూముల్లో ఉంటున్న పేదలకు ఇళ్ల పట్టాలిస్తామని మంత్రి నారా లోకేష్ హామీనిచ్చారని, అయితే అభ్యంతరం లేని భూముల్లో ఉంటున్న 5600 మందికే పట్టాలిస్తామని ఇటీవల 2లో

రంజాన్ సమయాలు

ఇఫ్తార్ : 6.25 (బుధవారం - సాయంత్రం)

సహర్ : 4.51 (గురువారం - ఉదయం)

మేయర్ రాజీనామాకు కౌన్సిల్ ఆమోదం

పేజీ - 8

జిల్లాల అభివృద్ధిపై సిఎం సమీక్ష

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి : రాష్ట్ర సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన నిర్వహిస్తున్న మూడవ జిల్లా కలెక్టర్ల సమావేశంలో గుంటూరు,పల్నాడు జిల్లాల కలెక్టరులు, ఎస్పీలు హాజరయ్యారు. గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పాల్గొనగా పలు అంశాలపై చర్చించారు. సాయంత్రం శాంతి భద్రతలపై కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్లతో కలిసి గుంటూరు, పల్నాడు ఎస్పీలు ఎస్.సతీష్ కుమార్, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు. పల్నాడు జిల్లాలో శాంతి భద్రతలపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించాలని సిఎం ఆదేశించారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యం ప్రతి జిల్లాలో 15 శాతం వృద్ధిని సాధించాలన్నారు. సమర్థ పాలన కోసం 22 ముఖ్య సేవలపై ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యమివ్వాలన్నారు. సంక్షేమ పథకాలను భిక్షగా కాకుండా గౌరవంతో అందించాలని చెప్పారు. అమరావతి అభివృద్ధి తిరిగి ప్రారంభమైందన్నారు. ప్రతి జిల్లాలో 10వేల పీఎం సూర్య ఘర్ యోజన కనెక్షన్‌లు ఇవ్వాలని, తల్లికి వందనం పథకం కింద మేలో రూ.15 వేలు విద్యార్థులకు అందిస్తామని చెప్పారు. వాట్సప్ గవర్నెన్ , గ్రీవెన్స్, భూ సంబంధిత అంశాలపైనా సిఎం మాట్లాడారు.

పంట ఏదైనా నష్టాల తంటే

- రైతులకు గిట్టుబాటుకాని వ్యవసాయం
- ఆదుకోవటంలో పాలకులు విఫలం

అలుగురాజుపల్లి పొలం వద్ద బస్తాలకు వేరుశనగను ఎత్తుతున్న కూలీలు

ప్రజాశక్తి - మాచర్ల

వరి, పత్తి, మిరప, పొగాకు, కంది, శనగ, మినుము, జొన్న, పెసర... ఇలా ఏ పంట సాగు చేసినా రైతులకు నష్టాలు మాత్రం తప్పటం లేదు. అతివృష్టి, అనావృష్టి, తెగుళ్లు, మార్కెట్‌లో ధరల పతనం, వంటి ఏదో ఒక రూపంలో రైతులను కుంగతీస్తున్నాయి. అయినా రైతులు అరక పడుతూనే ఉన్నారు.. అలుపెరుగక చెమటను చిందిస్తూనే ఉన్నారు.

మాచర్ల వ్యవసాయ సంచాలకుల కార్యాలయ పరధిలోని మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, రెంటచింతల, గురజాల మండలాలలో ఖరీఫ్, రబీ సీజన్లలో వివిధ పంటలన్ని కలిపి 1,45,080 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగయ్యాయి. వీటిల్లో వరి 28992 ఎకరాలు, పత్తి 42420 ఎకరాలు, కంది 35730 ఎకరాలు, మిర్చి 31192 ఎకరాలు, 2లో

కొత్తపల్లి గ్రామ కళ్లంలో మిర్చి

అత్తోట గ్రామంలోని పొలాల్లో రైతులతో మాట్లాడుతున్న శివసాంబిరెడ్డి

పంటలు కొనేవారే లేరు

ప్రజాశక్తి - కొల్లిపర : పాత ధాన్యం 500 బస్తాలు ఉన్నాయి.. కొనేవారే లేరని సిపిఎం నాయకులు ఎదుట రైతు ఆవేదన వెలిబుచ్చాడు. ఆ పార్టీ చేపట్టిన ప్రజాచైతన్య యాత్రలో భాగంగా మండలంలోని అత్తోట, యాదవపాలెంలో నాయకులు మంగళవారం పర్యటించారు. అత్తోటలో గనిపిశెట్టి పోతురాజు అనే రైతు మాట్లాడుతూ ధర వచ్చాక అనుకుందామని నిల్వ చేసిన ధాన్యం అమ్ముడుపోవడం లేదన్నారు. మొన్నటి వరకు జొన్నలు రూ.2200 ధర ఉంటే ఈరోజు రూ.2వేలకు అడుగుతున్నారని మరికొందరు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. పంట సాగుకు బ్యాంకులు రుణలివ్వకపోవడంతో అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి సాగు చేశామని, ఇప్పుడు పంటలకు ధరల్లేక అప్పుల పాలవుతున్నామని వాపోయారు. యాదవపాలెం గ్రామానికి జలజీవన్ మిషన్ మంజూరై రెండేళ్లయినా తాగునీరు రావడం లేదన్నారు. మెయిన్ పైప్‌లైన్ పగిలిపోవటం వల్ల నీటి ఇక్కట్లు ఎదుర్కొంటున్నామని తెలిపారు. వేసవిలో చేతిపంపులు కూడా పనిచేయడం లేదన్నారు. తెలిపారు వెయ్యి జనాభా కలిగిన యాదవపాలెం మినీ వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని కోరారు. జగనన్న కాలనీలో అంతర్గత రోడ్లు లేకపోవడంతో వర్షం వస్తే మోకాలులోతు నీళ్లు నిలబడి దోమలతో అవస్థలు పడుతున్నామని చెప్పారు.

కాన్పు లేదు.. కోతలే..

(మొదటి పేజీ తరువాయి)

ఆసుపత్రుల్లోనూ, స్కానింగ్ సెంటర్లలోనూ ధరల పట్టిక ప్రదర్శించాలని సమావేశాలలో చెప్పటం మినహా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేదన్నది బహిరంగ రహస్యం. ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీకి అధికారులు పరోక్షంగా ఊతమిస్తున్నట్లేనని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రజల్లో సాధారణ ప్రసవంపై అవగాహన కల్పించి, మహిళ గర్భం దాల్చిన నాటి నుంచి ప్రసవం అయ్యేంతవరకు ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ హెల్త్ సెంటర్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్య ఆరోగ్య సిబ్బందిపై ఉంది. దీనికి అనుగుణంగా పనిచేయాల్సిన వైద్యులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉండాల్సిన బాధ్యతున్నా విస్మరిస్తున్నారు. ప్రభుత్వ గణాంకాలను పరిశీలిస్తే 2024 ఏప్రిల్ నుంచి 2025 ఫిబ్రవరి వరకు జిల్లాలోని పీహెచ్సీలలో నమోదైన ప్రసవాల వివరాలు ఇలా ఉన్నాయి.

దుగ్గిరాల పిహెచ్సిలో 4, ఈమని లో 8, కాకుమానులో మూడు, పాండ్రపాడు 4, మున్నంగి ఒకటి, పెదవడ్లపూడి ఆరు, నూతక్కి ఒకటి, మందపాడు ఆరు, మేడికొండూరు 2, పెదకాకాని 9, వెనిగండ్ల ఆరు, మన్నవ ఎనిమిది, గొట్టిపాడు, తాడేపల్లి, సంఘం జాగర్లమూడి, కొలకలూరులో 5 చొప్పున, కాట్రపాడు 2, ముట్లూరు మూడు, వట్టిచెరుకూరు ఐదు కాన్పులు నమోదైనట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇక గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో 5600 ప్రసవాలు, తెనాలి జిల్లా వైద్యశాలలో 2306 ప్రసవాలు జరిగాయి. పీహెచ్సీ, సిహెచ్సిలలో ఈ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికైనా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రైవేట్ వైద్యశాలలపై తగు చర్యలు తీసుకుని, పీహెచ్సీ, సిహెచ్సీలలో ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా చర్యలు తీసుకుంటే సామాన్యులు ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీ నుంచి బయటపడే అవకాశం ఉంటుంది.

అధికారుల తనిఖీలు రహస్యమే

అధికారుల తనిఖీల విషయం కానీ, స్కాన్ సెంటర్లతో లింగ నిర్ధారణ పై సమీక్షల సమాచారం కానీ జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఇ.అన్నపూర్ణ సమాచారం ఇవ్వరు. సాధారణ ప్రసవాల కంటే సిజేరియన్లు ఎక్కువ అవుతున్నాయన్న సమాచారంతో జిల్లా గణాంకాధికారిణి బృందం తనిఖీలు నిర్వహించిన విషయాన్ని కూడా ఆమె గోప్యంగా ఉంచారు. అదేమని ప్రశ్నిస్తే అదంతా రహస్యమని, వివరాలు బయట పెట్టకూడదని చెప్పుకొచ్చారు. కనీసం తనిఖీల్లో పాల్గొన్న వైద్యుల పేర్లనూ చెప్పలేదు.

ప్రజలపై భారం లేకుండా రాజధాని నిర్మాణం

రాజధానిలో మంత్రి నారాయణ పర్యటన

ప్రజాశక్తి - తుళ్లూరు

ప్రజలపై ఒక్క పైసా భారం లేకుండా రాజధాని నిర్మాణం చేస్తామని మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కె.నారాయణ అన్నారు. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఎడిబి) నుంచి రుణాలు తీసుకున్నామని, భూముల ధరలు పెరిగాక అప్పు తీరుస్తామని చెప్పారు. ప్రజాధనం వృధా చేస్తున్నామని ప్రతిపక్షం చెబుతున్నదాంట్లో వాస్తవం లేదన్నారు. మంగళవారం మంత్రి రాజధాని అమరావతిలో పర్యటించారు. ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, సిఆర్‌డిఎ కార్యాలయ భవనాలను పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఏ రాష్ట్రానికైనా రాజధాని అవసరమని, ప్రస్తుతం రాజధాని లేని రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని అన్నారు. రూ.43 వేల కోట్లకు గత 2014-19 వరకు అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వంలో టెండర్లు పిలిచామని, అఖిల భారత సర్వీస్ అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవనాలు దాదాపు పూర్తయ్యాయని చెప్పారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం రాజధాని నిర్మాణాన్ని పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అనేక ఇబ్బందులు వచ్చాయని చెప్పారు. ఐఐటీ మద్రాస్ నిపుణుల బృందంతో బిల్డింగుల నాణ్యత పరిశీలించి కాంట్రాక్టర్లతో చర్చించి కొన్ని సమస్యలు పరిష్కరించామన్నారు. రాజధాని నిర్మాణానికి సంబంధించి 90 శాతం పనులకు టెండర్లు పూర్తయ్యాయన్నారు. మంత్రులు, జడ్జీలు, కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులకు కలిపి 186 భవనాల నిర్మాణం జరుగుతోందన్నారు. గెజిటెడ్ అధికారులకు 1,440, ఎన్జీవోలకు 1,995 భవనాలను నిర్మిస్తున్నామన్నారు. హైకోర్టు 16.85 లక్షల చదరవు అడుగులు, అసెంబ్లీ 250 మీటర్ల ఎత్తులో నిర్మిస్తామని చెప్పారు.

రాజధానిలో పర్యటిస్తున్న మంత్రి నారాయణ, అధికారులు

పంట ఏదైనా నష్టాల తంటే

(మొదటి పేజీ తరువాయి)

పొగాకు 957 ఎకరాలు, ఇతర పంటలు 4535 ఎకరాల్లో సాగయ్యాయి. దుక్కి, విత్తనాలు, నాట్లు, కలుపు, ఎరువులు, రసాయనిక మందులు, కోతలు, కూలీ ఖర్చులతో బాటు నీరు సదుపాయం లేని పొలాల్లో నీటి కోసం రైతులు అధికంగా ఖర్చు చేసి పంటలు సాగు చేశారు. తెగుళ్లు, వైరస్‌లు, వరదలు, తుపానులు వంటివి పంటలకు తీవ్ర నష్టం కలిగించాయి. దిగుబడులు తగ్గటంతోపాటు పంటకు సరైన ధరల్లేకపోవడంతో రైతులు నష్టాల్లో కూరుకుపోయారు. విత్తనాల సేకరణ నుంచి పంటల కొనుగోలు వరకూ రైతులకు అన్నీ చేస్తున్నామని పాలకులు చెబుతున్నా అవి ఉట్టి మాటలే. మరో దారి లేక వ్యవసాయం చేస్తున్నట్లు ఉందేగాని, బతకానికి వ్యవసాయం చేస్తున్నట్లు లేదని రైతులు విలపిస్తున్నారు. ఈ క్రమంలో పొలాన్ని కౌలుకు తీసుకునేవారూ ఉండడం లేదని కొందరు చెబుతున్నారు. మరోవైపు ప్రభుత్వం అందించే రాయితీలు, రుణ మాఫీలు వాస్తవంగా వ్యవసాయం చేసే తమకు కాకుండా భూ యజమానులకే పోతున్నాని కౌలురైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యజమానులకు కౌలు చెల్లించలేక, పురుగుమందుల వ్యాపారులకు అప్పులు కట్టలేక కుదేలవుతున్నారు. దీనికి తోడు బ్యాంకు రుణాలు కూడా దక్కడం లేదు. పంటల బీమా పథకం కూడా వర్తించడం లేదు.

కేంద్రం ప్రకటించిన రూ.11,781 సరిపోదు

దశబంధపు శ్రీను, మిర్చి కౌలు రైతు, కొత్తపల్లి, మాచర్ల మండలం

ఏడెకరాలు కౌలుకు తీసుకొని ఆర్మూర్, 275, బుల్లెట్ మిర్చి రకాల పంటలను సాగు చేశాను. ఎకరాకు రూ.లక్షన్నర పెట్టుబడి ఖర్చయింది. పైరుకు తెగుళ్లు, వైరస్ సోకి దిగుబడి తగ్గింది. సరాసరి ఎకరాకు 17 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చింది. క్వింటాళ్ రూ. 9 వేలుకు మించి కొనుగోలు చేయటం లేదు. కేంద్రం రూ.11,781 మద్దతు ప్రకటించిందని విన్నాను, ఆ ధరకు కొనే వారూ లేకపోగా ఆ ధరకు అమ్ముకున్నా నష్టమే. క్వింటాళ్ రూ. 15 వేలుకు కొనుగోలు చేస్తే నష్టాల నుండి బయట పడతాం.

కష్టానికి కూలీ కూడా రాలేదు

ఆకుల వెంకట్రామయ్య, వేరుసెనగ రైతు, అలుగురాజుపల్లి, మాచర్ల మండలం

ఎనివిదెకరాల సొంత పొలంలో వేరుసెనగ పంట వేశాను. ధర అనుకూలంగా లేదు. అంతకంతకు సరిపోయే విధంగా ఉన్నాదే గానీ రూపాయి మిగులు కనపడటం లేదు. ఎకరాకు 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని, క్వింటాళ్ ఆరుదల అయితే మంచి ధర పలుకుతుందని, ఆరబోతకు కూలీల ఖర్చు, ఆరబోత వలన కలిగే తూకం తగ్గుదల భయంతో తేమ మీదనే అమ్ముతున్న. క్వింటాళ్ రూ.4 వేలు చొప్పున ప్రైవేటు వ్యాపారస్తులు కోనుగోలు చేశారు. లెక్కలు చూసుకుంటే అమ్మిన దానికి పెట్టిన పెట్టుబడికి సరిపోతుంది తప్ప మిగులు దల కనపడలేదు.

పొగాకు పంటను కొనడం లేదు..

బీరబోయిన నాగయ్య, పొగాకు రైతు, సుబ్బారెడ్డిపాలెం, మాచర్ల మండలం

గతేడాది పొగాకు పంట వేసిన రైతులకు మంచి లాభాలు వచ్చాయని తెలిసి ఈ ఏడాది రెండు ఎకరాల్లో పొగాకు సాగు చేశాను. మా ఊరుతో బాటు మండలంలో కూడా ఈ ఏడాది ఎప్పుడూ లేని విధంగా అధిక మొత్తంలో పొగాకు పంటను సాగుచేశారు. ఈ పంట కొత్త కావటంతో ఇబ్బందులు ఎదురైన కష్టపడి పండించాం. పెట్టుబడి పెరిగింది. పొగాకు కొనేందుకు వ్యాపారస్తులు మందుకు రావటంలేదు. కొనుగోలు దారురు రంగులేదని, మచ్చలు ఉన్నాయని, తేమ ఎక్కువగా ఉందని చెబుతూ తక్కువ రేటుకు అడుగుతున్నారు. సాగు కోసం తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరుగుతుండటంతో వచ్చిన ధర కాడికి అమ్ముకుంటున్నాం. కనీస ధర రూ.15 వేలుంటే నష్టాల నుండి బయట పడతాం.

స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి

ఎస్. ఆంజనేయులు నాయక్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు

మార్కెట్ హెచ్చు తగ్గుల నుంచి రైతుకు రక్షణ లేదు. రైతుల ఆదాయం పెరిగే విధంగా వారికి నైపుణ్యం, పెట్టుబడులు, యంత్రాలు సమకూర్చాలి. ప్రకృతి వైపరీత్యాలను నిలువరించడం సాధ్యం కాకపోయినా, వాటి వల్ల నష్టపోయిన రైతుల్ని ఆదుకోవడంపైన, వాటిని ప్రణాళికాబద్ధంగా ఎదుర్కొని నష్టాలను తగ్గించే శాశ్వత పథకాలను చేపట్టడంపైనా ప్రభుత్వాలు శ్రద్ధ చూపాలి. పంట నష్టాలతో అప్పుల ఊబిలో కూరుకుపోయి, తీర్చే మార్గం లేక, రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పంట ఉత్పత్తి ధరపై 150 శాతం అధికంగా రైతుకు అందేలా చూడాలని స్వామినాథన్ కమిషన్ చెప్పింది. ఆతరువాత ముఖ్యమంత్రుల కమిటీ కూడా సిఫారసు చేసినా ప్రభుత్వాలు అమలు చేయటం లేదు. రైతులకు రక్షణ కల్పించి, వ్యవసాయాన్ని లాభసాటి వైపు మళ్లించకపోతే స్వామినాథన్, జయతీఘోష్ వంటి నిపుణులు చెప్పిన విధంగా వ్యవసాయం దెబ్బతింటుంది.

అప్పుడు అందరికీ.. ఇప్పుడు కొందరికంటూ..

(మొదటి పేజీ తరువాయి)

చెప్పడం సరికాదన్నారు. మంగళగిరి పట్టణ, రూరల్ గ్రామాల్లో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూరాజధాని గ్రామాల్లో ఉన్న పేదలకు గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలివ్వగా ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిందని, వారందరికీ వారు నివసిస్తున్న ప్రాంతాల్లోనే ఇళ్ల స్థలాలివ్వాలని డిమాండ్ చేశారు. కాజా గ్రామంలో తాగునీరు సక్రమంగా రావడం లేదన్నారు. నూతక్కి గ్రామంలో 130 మంది దళిత రైతులకు సొసైటీ ద్వారా భూములున్నాయని వారికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని కోరారు. సిపిఎం గుంటూరు జిల్లా నాయకులు ఎస్-ఎస్ చెంగయ్య మాట్లాడుతూ మంగళగిరి పట్టణంలో టిడ్కో గృహాల్లో ఉంటున్న వారు నెలనెలా రూ.4 వేలు బ్యాంకులకు చెల్లించలేకపోతున్నారని, వారి రుణాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గృహ సముదాయం వద్ద డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో దోమలు పెరిగి రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. పట్టణంలో పేదలైన వారికి రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇవ్వగా రద్దు చేశారని, వారికి మంగళగిరి పట్టణంలోని 134 సర్వే నెంబర్లు ఉన్న భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని ఎన్నికలకు ముందు చెప్పిన వారిప్పుడు విరీతంగా భారాలు మోపుతున్నారని విమిర్శంచారు. సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పైప్‌లైన్ల పేరుతో రోడ్లు పగలగొట్టారని, వాటిని పునరుద్ధరించాలని కోరారు. మంగళగిరి పట్టణంలో తాగునీటి సమస్య ఉందని, అన్ని ప్రాంతాలకు వేసవిలో తాగునీటిని సక్రమంగా అందించాలని కోరారు. సీనియర్ నాయకులు పి.బాలకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చేనేత కార్మికులకు నేతన్న నేస్తం పథకం కింద ఏడాదికి రూ.24 వేలు ఇచ్చిన పథకాన్ని పునరుద్ధరించాలని, ప్రతి చేనేత కార్మికునికి లబ్ధి చేకూర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయంలోకి ప్రదర్శనగా వెళ్లి కమిషనర్ ఆలింబాషాకు వినతి పత్రాలు అందజేశారు. సిపిఎం సీనియర్ నాయకులు ఎం.పకీరయ్య, మంగళగిరి రూరల్ కార్యదర్శి యు.దుర్గారావు, నాయకులు వై.కమలాకర్, ఎం.బాలాజీ, ఎం.నాగేశ్వరావు, ఎస్.గణేష్, ఆర్.వేణు, జె.బ్రాహ్మణి, కె.శ్రీనివాసరావు, ఎం.చంద్రారావు, ఎం.చలపతిరావు, జి.బాబు వరప్రసాద్, పి.ప్రసాద్, జి.అజయ్, డి.నరసింహారావు, శివయ్య పాల్గొన్నారు.

ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్

జంక్షన్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామ ప్రజలు ఆత్మకూరు జంక్షన్ వద్ద రోడ్డు ఇరువైపులా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎస్సై సిహెచ్ వెంకట్ తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ చర్యలు జరగకుండా చూడవచ్చునని చెప్పారు. మంగళగిరి మండలం చినకాకాని గ్రామ పరిధి లో గల ఎన్‌ఆర్ఐ జంక్షన్ వద్ద కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి
కోర్టు : ఒంగోలు

O.S.No. 103/2013

Between:

కోటా బాలకృష్ణారావు .... వాది

మరియు

మద్దుల వెంకటరెడ్డి ... ప్రతివాది

To.

మద్దుల వెంకటరెడ్డి, తండ్రి నాగిరెడ్డి,
కేరాఫ్ మద్దుల ఈశ్వరరెడ్డి, టీచర్, సుబ్బారెడ్డి
కాలనీ, నారాయణ క్యాంపస్ ప్రధాన గేటు ప్రక్క
ఇల్లు, పలకలూరు జంక్షన్, గుంటూరు.

పై నెంబరు దావాలో మీరు ప్రతివాది అయి ఉన్నారు. మీకు పై కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ జారీ కానందున గౌరవ శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఆర్డర్ చేసినారు. కావున మీరు వాయిదా తేది: 01-04-2025న ఉదయం గం. 10.30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడ మైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
వద్దినేని రామమూర్తి,
వాది తరపు న్యాయవాది,
ఒంగోలు.

పొలం డాక్యుమెంట్ పోయినది

యంపరాల రాజకుమారి భర్త నారాయణరావు లేమల్లె గ్రామం, అమరావతి మండలం, పల్నాడు జిల్లా.డి నెం. 230-28కి సంబంధించిన 1.10 సెంట్ల విస్తీర్ణం గల భూమి నెమలికల్లు గ్రామం, అమరావతి మండలం, పల్నాడు జిల్లాలో ఉంది. 16.06.2023 లేమల్లె గ్రామం నుండి అమరావతి వెళుతుండగా పొలం యొక్క ఒరిజినల్ రిజిస్టర్ సేల్ డిడ్ డాక్యుమెంట్ లు 72049 వాటిని పోగొట్టుకున్నాను. కావున ఎవరికైనా ఈ పత్రాలు దొరికినట్లయితే దయచేసి ఈ చిరునామాకు ఫోన్ 9393768889 చేయగలరు లేదా అమరావతి పోలీస్ స్టేషన్‌కు అందజేయగలరు.

బహిరంగ ప్రకటన

పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణం D No.11-5-19/1బి, 11 వ వార్డు, రఘురామ్ నగర్ కు చెందిన రావిపాటి శివపార్వతి w/o సాంబశివరావు అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా సత్తెనపల్లి మండలం, నందిగామ గ్రామ సర్వే నెం 442/1ఎ1, చ.గ 302.22ల గల ప్లాట్ నెం 2 (విక్రయ దస్తావేజు నెం 75/2012) తేది: 5-01-2022 కు 442/1ఎ1, చ.గ 324.88 గల ప్లాట్ నెం 5 (విక్రయ దస్తావేజు నెం.76/2012) తేది:5-01-2022కు చెందిన ఒరిజనల్ డాక్యుమెంట్లతో నా భర్త రావిపాటి సాంబశివరావు ది.17-03-2025న జిరాక్స్ తీయిం చేందుకు ద్విచక్ర వాహనంపై ఎన్.జి.ఓ హెరీమ్ సెంటర్‌కు వెళుతుండగా మార్గంమధ్యలో ఎక్కడో పడి పోయినవి. ఎంత వెదికినను దొరకలేదు.ఎవరికైనా దొరికిన యెడల పైఅడ్రెస్ లేదా సెల్ నెం. 9703466138నందు సంప్రదించగలరు. అట్లు కాకుండా సదరు డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికి వాటిని దుర్వినియోగపరిస్తే చట్టపరంగా నేను తీసుకొను చర్యలకు బాద్యులగుదురని తెలియజేయడమైనది.

సిపిఎం సీనియర్ నాయకులు కృపానందం మృతి

ప్రజాశక్తి-గుంటూరు

కొల్లూరు మండల సిపియం సీనియర్ నాయకులు, మాజీ మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు అమర్తలూరి కృపానందం అనారోగ్యంతో జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. సిపియం నాయకులు జిజిహెచ్‌లో కృపానందం భౌతిక ఖాయాన్ని సందర్శించి, కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వై.నేతాజి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ కృపానందం కొల్లూరు మండలంలో వ్యవసాయ కార్మికులు, ఇతర పేదల సమస్యలపై, కూలిరేట్ల సమస్యలపై ఆందోళనలు పోరాటాలు నిర్వహించారని, లంక భూములకు వ్యక్తిగత పట్టాల కోసం జరిగిన పోరాటంలో పాల్గొన్నారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షునిగా మండలంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. భౌతికకాయాన్ని సందర్శించిన వారిలో పార్టీ జిల్లా, నగర కార్యదర్శులు వై.నేతాజి, కె.నళనీకాంత్, జిల్లా నాయకులు డి.లక్ష్మీనారాయణ, బైరగాని శ్రీనివాసరావు, కాకుమాను నాగేశ్వరరావు, బి.ముత్యాలరావు, కె.శ్రీనివాస్ తదితరులున్నారు.

బిన్‌బ్యాగ్ విధానంలో ఇంటింటి చెత్త సేకరణ

ప్రజాశక్తి - చేబ్రోలు : బిన్ బ్యాగ్ విధానంలో ఇకపై ఇంటింటి చెత్త సేకరణ. స్వచ్ఛ గ్రామాల లక్ష్యంగా పారిశుద్ధ్య ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చేబ్రోలు పంచా యితీ ఆధ్వర్యంలో కార్యదర్శి కె శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఘన వ్యర్థాల నిర్వహణపై రెండవరోజు పంచాయతీ కార్యదర్శులు క్లాప్ మిత్రాలు, షెడ్ మిత్రాలకు గ్రామంలో వెలువడే ఘన వ్యర్థాల నిర్వహణపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అతిథులుగా వట్టిచెరుకూరు మండల ఎంపీడీవో ఎం రమేష్ బాబు, ఈవో పిఆర్ అండ్ ఆర్‌డివి జ్యోతి, చేబ్రోలు మండలం ఎంపీడీవో కె లలిత పాల్గొన్నారు. శిక్షణలో తడి చెత్త నుండి వానపాములు ఎరువుల తయారీ, పొడి చెత్త సేకరణ తరువాత ప్రాసెసిం గ్ చేసి ప్యాకింగ్ చేసే విధానం గురించి, హానికర చెత్త సేకరణ కాల్చి అంతం చేసే విధానం గురించి సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ జి ప్రసాద్, పంచాయతీ కార్య దర్శులు , క్లాప్ మిత్రాలు , షెడ్ మిత్రాలు పాల్గొన్నారు.

మరో వ్యాపారి పరారీ

రూ.8 కోట్ల అప్పు చేసి అదృశ్యం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట వ్యాపారుల పరారీకి అడ్డాగా మారిందనే అనుమానాలు కలుగుతు న్నాయి. ఇటీవల సాయిసాధన చిట్ ఫండ్ వ్యాపారి పాలడుగు పుల్లారావు, రియలెస్టేట్ వ్యాపారి, విజయలక్ష్మీ టౌన్‌షిప్ అధినేత గుండా సాంబశివరావు ఐపీ పెట్టిన ఘటన మరువక ముందే పట్టణానికి చెందిన మరో వ్యాపారి అదశ్యమయ్యాడు. నరసరావుపేట పట్టణం స్టేషన్ రోడ్డులో ఉన్న అతని మొబైల్ షాప్ కొన్ని రోజులుగా తాళాలు వేసి ఉంది. ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి ఆ వ్యాపారి అజ్ఞాతంలోకి వెళ్లినట్లు బాధితులు చెబుతున్నారు. ఆ వ్యాపారి అప్పుడు అన్ సెక్యూర్ బ్యాంక్ లోన్లు, ఫైనాన్స్ వ్యక్తులు, స్నేహితుల వద్ద తీసుకున్న అప్పు కలిపి రూ.8 కోట్ల మేర ఉన్నట్లు ప్రచారమవుతోంది. గత శనివారం నుంచి అతను ఎవరికీ అందుబాటులో లేడని చెబుతున్నారు. మొబైల్ వ్యాపారి అదశ్యంతో అతనికి అప్పులు ఇచ్చిన బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు, వ్యక్తులు కలవరపడుతున్నారు. ఇటీవల పట్టణ ంలో వరుసగా వ్యాపారులు ఐపీలు పెట్టడంతో బాధితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏ వ్యాపారి ఎప్పుడు ఐపి పెడతాడోనని వారికి అప్పులిచ్చిన వారు భయపడుతున్నారు.

అఘోరీ ట్రాప్‌లో యువతి

పోలీసులకు ఫిర్యాదు చేసిన తండ్రి

ప్రజాశక్తి - మంగళగిరి

గత కొంతకాలంగా లేడీ అఘోరీగా చలామణి అవుతున్న అలియాస్ అల్లూరి శ్రీనివాస్ అనే వ్యక్తి తన కూతుర్ని మాయ మాటలు చెప్పి తీసుకెళ్లి పోయాడని గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణంకు చెందిన తురిమెల్ల కోటయ్య సోమవారం మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ తన కూతురు ఇంజనీరింగ్ విద్య అభ్యసిస్తుందని తెలిపారు. నాలుగు నెలలక్రితం లేడీ అఘోరి మంగళగిరి నేషనల్ హైవే మీద ఒంటి మీద బట్టలు లేకుండా హల్చల్ చేస్తుంటే.. పోలీసులు ఎవరైనా మహిళలు ఉంటే కొంచెం లేడి అఘోరికి బట్టలు కప్పండి

అఘోరి తీసుకుపోయిన యువతి

అని చెప్పిన తర్వాత తమ కూతురు ధైర్యంతో వెళ్లి బట్టలు కప్పిందని, అఘోరీలు నాకుమార్తె ఫోన్ నంబరు తీసుకుని ఆమెతో మాట్లాడే వారని తెలిపారు. ఈ క్రమంలో అఘోరిల ఆశ్రమానికి యువరాణిని చేస్తామని తన కుమార్తెను మాయమాటలు చెప్పి ను తీసుకు వెళ్లాడన్నారు. తమ కుమార్తె తాను లేడీ అఘోరీ అనే భ్రమలో ఉందని, కాపాడాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు మోసం చేసిన అఘోరీ అలియాస్ శ్రీనివాస్‌తో ఇష్టపూ ర్వకంగా వెళుతున్నానని వీడియాలో చెప్పిందని, ఆమె మీద కేసు నమోదు చేయ లేమని చెప్పినట్లు మీడియాకు తెలిపారు. ఈ అంశాన్ని ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి లేడీ అఘోరి అలియాస్ శ్రీనివాస్ మాయలో ఉన్న తమ కూతురిని కాపాడి మాకు అప్పజెప్పాలని తండ్రి కోటయ్య వేడుకుంటున్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, కంతేరు

టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. 14/2025 **తేది: 21/03/2025**

గుంటూరు జిల్లా, తాడికొండ మండలము, కంతేరు గ్రామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది ఉదహరించిన సేవలు చేయుటకు గాను మరియు ఈ గ్రామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది సామాన్లు 2025-2026 ఆర్థిక సంవత్సరము సప్లే చేయుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గలవారు వారి సీల్డు టెండర్లను ది. 28-03-25 వ తేది సాయంత్రం 3.00 గంటల లోపు ఈ క్రింది సంతకం దారునికి గాని వారి అనుమతి పొందిన వారికి గాని అందచేయవలసినదిగా కోరటమైనది సకాలంలో రాని టెండర్లు ధరావత్తు లేని టెండర్లు స్వీకరించ బడవు ఇతర వివరాలు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	2025-26 సంవత్సరమునకు టెండరు వివరములు	ధరావత్తు
1.	టెండర్ పద్ధతి పై ది 01-04-2025 నుండి ది 31-03-2026 వరకు టెండర్ పోస్టు	
	1. PWS స్కీమ్ ఆపరేటర్ -01	100/-
	2.స్వీపర్ కం డ్రైన్ క్లీనర్- 06	100/-
	3.ఎలక్ట్రీషియన్ -01	100/-
	4. ఆటో డ్రైవర్-01	100/-
2.	ఈ గ్రామ పంచాయితీకి 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన పి.హెచ్ సామాన్లు సప్లయ్ చేయుట	200/-
3.	ఈ గ్రామ పంచాయితీకి 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన PWS సామాన్లు సప్లయ్ చేయుట	200/-
4.	ఈ గ్రామ పంచాయితీకి 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అవసరమైన స్టేషనరి సామాన్లు సప్లయ్ చేయుట	200/-
5	ఈ గ్రామ పంచాయితీకి 2025-26 ఆర్థిక సంవత్సరంనకు అవసరమైన ఎలక్ట్రికల్ సామాన్లు సప్లయ్ చేయుట	200/-
6.	ఈ గ్రామపంచాయతీకి 2025-26 ఆర్థిక సంవత్సరంనకు అవసరమైన సున్నం, బ్లీచింగ్ వగైరాలు సప్లయ్ చేయుట	200/-

(సం॥) ఎం.డి.ఎ. రెహమాన్
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, కంతేరు.

నోటీసు
మహారాజశ్రీ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) సత్తెనపల్లి వారి కోర్టులో
ఐ.ఎ. 919/2023 ఓ.యస్. 152/2017
ఐ.ఎ. 920/2023

బిట్వీన్ :
చల్లా బిందుప్రియ .... పిటీషనర్ / వాది
అండ్
1) చల్లా వెంకట రామారావు
2) చల్లా @ కొఠారు వెంకాయమ్మ
మానసిక వికలాంగురాలు,
Rep. by her mother కొఠారు నాగేంద్రం
.....రెస్పాండెంట్ నెం.2 / ప్రతివాది

పై ఐ.ఎ.ల నందు మీకు అనేక పర్యాయములు పోస్టు ద్వారాను, కోర్టువారి ద్వారాను నోటీసు పంపియున్న సదరు నోటీసులు మీకు చేరనందున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు అందజేయమని ఆదేశాలు జారీ చేసియున్నారు. పై నెంబరు గల ఐ.ఎ.ల నందు మీకు ఎటువంటి ఆక్షేపణలు వున్న యెడల ది. 26-3-2025న ఉదయం 10-30 గం.లకు మీరుగానీ మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినదిగా లేనిచో పై దావాలో పై నెంబరు గల ఐ.ఏ.ల నందు మీ పరోక్షమున తీర్మానం జరుగునని తెలియజేయడమైనది.
వాయిదాతేది : 26-3-2025

చిలుకా చంద్రశేఖర్,
న్యాయవాది, సత్తెనపల్లి.

అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No: 883/2023
O.S. No: 167/2017

తన్నీరు వెంకటేశ్వర్లు వగైరాలు
.... పిటిషనర్లు/ వాదులు
Vs
తన్నీరు గురవయ్య వగైరాలు
.... రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

నోటీసు

To

R27) గుంజి అంజమ్మ భర్త వెంకటేశ్వర్లు
విక్కుర్తి (గ్రామం),నరసరావుపేట (మండలం)
పలనాడు (జిల్లా)

పై దావాలో 1వ ప్రతివాది అయిన తన్నీరు గురవయ్య చనిపోయిన కారణంగా మిమ్ములను వారసురాలిగా పైదావాలో ప్రతివాదిగా చేర్చమని కోరుచూ పైనంబర్ పిటిషన్ దాఖలు చేయగా నీకు పలుమార్లు నోటీస్ పంపించినూ తీసుకొనక నిరాకరించినందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు పంపడమైనది. సదరు అప్లికేషన్ లో మీ అభ్యంతరములు ఉన్నాచో అట్టివి 11-04-2025 వ తేదిన పైకోర్టు ఎదుట ఉదయం 10.30 ని.లకు స్వయముగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరై తెలుపుకొనగలరు. లేనిచో పిటిషన్ మీ పరోక్షమందు తీర్మానం కాగలదు.

అద్దంకి
తేది : 24-03-2025 ఇట్లు
వెలగపూడి సుబ్రహ్మణ్యం
పిటిషనర్లు తరపున న్యాయవాది
అద్దంకి

గ్రామ పంచాయితీ కార్యాలయము, బుర్రిపాలెం

టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా, తెనాలి మండలం, బుర్రిపాలెం గ్రామపంచాయతీకి ఈ దిగువ తెల్పిన షెడ్యూల్‌లో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని ది. 29-03-2025వ తేదీ ఉదయం 11-00 గం.ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం 12-30 వరకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్‌లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	సప్లయి చేయవలసిన సామాను వివరాలు	ధరావత్తు రూ॥
1.	2025-26 సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	100-00
2.	2025-26 సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు వీధి విద్యుత్ సామానులు సరఫరా చేయుట	100-00
3.	2025-26 సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు పిడబ్ల్యుఎస్ సామానులు సరఫరా చేయుట	100-00
4.	2025-26 సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట	50-00
5.	2025-26 సం॥నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రీషియన్ పోస్టు (1) మనుషుల సర్వీసు కొరకు (1-4-2025 నుండి 31-3-2026)	50-00 (ఒక్కో పోస్టుకు)
6.	2025-26 సం॥నకు టెండరు పద్ధతిపై పంపు ఆపరేటర్ పోస్ట్ (1) మనుషుల సర్వీసు కొరకు (1-4-2025 నుండి 31-3-2026)	50-00 (ఒక్కో పోస్టుకు)
7.	2025-26 సం॥నకు టెండరు పద్ధతిపై స్వీపర్స్ పోస్టులు (3) మనుషుల సర్వీసు కొరకు (1-4-2025 నుండి 31-3-2026)	50-00 (ఒక్కో పోస్టుకు)
8.	2025-26 సం॥నకు టెండరు పద్ధతిపై ఆటోడ్రైవర్ (1) మనుషుల సర్వీసు కొరకు (1-4-2025 నుండి 31-3-2026)	50-00 (ఒక్కో పోస్టుకు)
9.	2025-26 సం॥నకు టెండరు పద్ధతిపై మోటారు ఆపరేటర్ (1) మనుషుల సర్వీసు కొరకు (1-4-2025 నుండి 31-3-2026)	50-00 (ఒక్కో పోస్టుకు)

(సం॥) ఎ.ఇంద్రజ, పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ, బుర్రిపాలెం

మున్సిపల్ మార్కెట్లలో రుసుం వసూలుకు రేపు వేలం

ప్రజాశక్తి తెనాలి : ఈనెల 27న మున్సిపల్ కూరగాయల, చేపలు మాంసం మార్కెట్, జంతు వణశాల, షాపులు, సత్యనారాయణ లేక్ పార్క్ లోని ఫుడ్ కోర్ట్, సైకిల్ స్టాండ్, పైఅంతస్తులో ఉన్న క్యాంటీన్ రుసుము వసూలుకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు కమిషనర్ బి శేషన్న మంగళవారం తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే వేలంపాటలో పాల్గొనేవారు ధరావత్ వివరాలు, దాఖలు చేయవలసిన సాల్వెన్సీ వివరాలను పురపాలక సంఘం కార్యాలయం రెవెన్యూ విభాగము పని వేళల్లో తెలుసుకోవాల్సిందిగా కోరారు.

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.121/2020

బిట్వీన్:
నక్కా పద్మావతి. ....వాది
మరియు
మాచెర్ల వెంకటేశ్వర రావు(డైడ్) వగైరాలు.
....ప్రతివాదులు

టు,
3వ ప్రతివాది: మాచెర్ల కోటేశ్వరరావు, తండ్రి.లేటు వెంకటేశ్వర రావు, నివాసం.డోర్ నెం.22-5-40,41, మరియు కొత్త నెం. 78-19-1113/1, సిద్దాబత్తుని వారి వీధి, లాలా పేట, గుంటూరు సిటీ, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి సమన్లు పంపిచినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:25-04-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:25-04-2025

చిట్టాల జమదగ్ని,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు,

డిప్యూటీ కలెక్టర్‌ను కలిసిన ఉండవల్లి రైతులు

ప్రజాశక్తి- తాడేపల్లి

సి ఆర్ డి ఏ డిప్యూటీ కలెక్టర్ ను మంగళవారం రైతు సంఘం నేతలు, రైతులు కలిశారు. ప్రభుత్వం కొండవీటి బాబు 175 మీటర్లు వెడల్పు చేయాలని డిజైన్ రూపొందిం చుకున్న నేపద్యంలో, వాగుపక్కనున్న తమ పంట భూములకు సరైన నష్టపరిహారం ఇవ్వాలని డిప్యూటీ కలెక్టర్ ను కోరారు. ల్యాండ్ పోలింగ్ లో భాగంగా అందరికీ ఇచ్చినట్లుగానే 1000 గజాలు, కమర్షియల్ 450 గజాలు ప్యాకేజీ కాకుండా తనకు పెంచాలని కోరారు. ఉండవల్లిలో భూముల రేట్లు అధికంగా ఉన్న నేపథ్యంలో తాము కోరుతున్న డిమాండ్ సమం జసమైనదేనని రైతులు తెలిపారు. డిప్యూటీ కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు రైతులు చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎం రవి, జొన్నశివ శంకరరావు, దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, కే జగదీశ్వర్ రెడ్డి, కోటేశ్వరరావు, రామకష్ణ, బక్కి రెడ్డి, బి సింహాద్రి, బోస్ రెడ్డి, బి కనకయ్య, వెంకటేశ్వరరావు మరియు రైతులు పాల్గొన్నారు.

పాడిపంటల్లేక బతుకు దుర్భరం

- మేత కొనలేక గేదెలను అమ్ముకున్న దైన్యం - 500 నుండి 50కు చేరిన పశువులు
- జీవనోపాధికి యడవల్లి ఎస్సీ కాలనీవాసుల అవస్థ - పనుల కోసం వలసలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పశుపోషణ ద్వారా కుటుంబాన్ని పోషించుకోవడంతోపాటు పిల్లల్నీ చదివించుకున్న వారు ఇప్పుడు ముద్ద పెరుగన్నం తినాలన్నా పాలు లేదా పెరుగు ప్యాకెట్ కొనుగోలు చేయాల్సిన దుస్థితిలోకి వెళ్లారు. మండలంలోని యడవల్లి ఎస్సీ కాలనీలో గతంలో 500 వరకూ పాడిగేదెలు ఉండేవి. ప్రతి కుటుంబమూ పశు పోషణ ఆధారంగా జీవనోపాధి పొందేది. అయితే ప్రస్తుత పరిస్థితి మొత్తం తారుమారైంది. కాలనీ మొత్తం చూసినా 50 గేదెలకు మించి లేవు. ఈ పరిస్థితికి మూలం అంతా అక్కడి దళితుల భూములను గ్రానైట్ పేరుతో ప్రభుత్వం లాగేసుకోవడంలో దాగుంది..

ఎస్సీలకు కొన్ని దశాబ్దాల కిందట సొసైటీ పేరుతో ప్రభుత్వం ఇచ్చిన భూముల్లో వారు వ్యవసాయం చేయడంతోపాటు పశుపోషణకు అవసరమైన గడ్డినీ సమకూర్చుకునేవారు. వరి సాగు చేసి పంట నూర్పిడి తర్వాత వచ్చే గడ్డిని వర్షాకాలంలో మేతగా ఉపయోగించే వారు. ఇతర రోజుల్లో పొలాల్లోని పచ్చిను పశువులకు మేపేవారు. రెండోపంటగానూ గడ్డి జాతి పైర్లేసేవారు. ఇలా వ్యవసాయం ఉన్న రోజుల్లో కూలి పనులు, పంటల ఆదాయం ద్వారా జీవనం గడపగా వ్యవసాయం లేని రోజుల్లో పశుపోషణతో పాల విక్రయం ద్వారా కుటుంబాలు గడిచేవి. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసెళ్లాల్సిన దుస్థితులు పెద్దగా ఉండేవి కావు.

అయితే ఆ భూముల్లో గ్రానైట్ ఉండడంతో వాటిని గత ప్రభుత్వం తీసుకుంది. పైగా ఆ పొలాల్లోకి ఎవర్నీ రానివ్వకుండా కట్టడి చేసింది. దీంతో అక్కడి ఎస్సీల

జీవనం గందరగోళంగా మారింది. వ్యవసాయం చేయలేక పోవడంతోపాటు పశువులకు గడ్డీని నిత్యం కొనుగోలు చేయాల్సి వచ్చింది. దీంతో పశుపోషణ కష్టమై గేదెలను ఒక్కొక్కటిగా అమ్ముకోవడం మొదలైంది. మరోవైపు వ్యవసాయం లేకపోవడంతో ఒకప్పుడు తమ పొలాల్లో కూలీలతో పనులు చేయించుకున్నవారు ఇప్పుడు ఇతరుల వద్దకు కూలి పనులకు వెళ్తున్నారు. ఇతర ప్రాంతాల్లో పనులు వేతుక్కోవడం సర్వసాధారణమైంది. ఈ నేపథ్యంలో వారి జీవనోపాధిని మెరుగుపర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనే డిమాండ్ స్థానికుల నుండి వ్యక్తమవుతోంది. పశువుల కొనుగోలుకు వడ్డీలేని రుణాలివ్వడంతోపాటు వాటి పోషణకు వీలుగా స్థానిక వాగు వెంటున్న పోరంబోకు భూములను గడ్డి పెంచుకోవడానికి ఇవ్వాలని కోరుతున్నారు. దీంతోపాటు మేతకు తీసుకెళ్లిన సమయంలో విశ్రాంతి కోసం గోకులం షెడ్డులూ నిర్మించాలని కోరుతున్నారు.

పాలమ్ముకుని బతుకుతాం

గతంలో వ్యవసాయం పనులు లేకుంటే పశువులు మేపి బతికేవాళ్లం. ఇప్పుడు వలసెళ్లాల్సి వస్తోంది. వయసు మళ్లినవారు, ఆరోగ్య పరంగా ఇబ్బందులుండి పనులు చేయలేనివారి జీవనం మరీ కష్టంగా ఉంటోంది. వారికి పశువులైనా ఉంటే పాలమ్ముకుని బతుకుతారు.

వేల్పుల శాంసన్, తంగిరాల వెంకటస్వామి, యడవల్లి ఎస్సీ కాలనీ వాసులు

అడవిలో సాసర్ పిట్‌ల ఏర్పాటు

వణ్యప్రాణుల సంరక్షణకు చర్యలు : ఆర్ఒ విజయలక్ష్మీ

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల అటవీశాఖ రేంజి పరిధిలోని మాచర్ల, కాకిరాల, వెల్దుర్తి, లోయపల్లి బీట్‌ల పరిధిలో సాసర్ పిట్ (మంచినీటి తొట్టె)లను ఏర్పాటు చేశామని రేంజి అధికారి విజయలక్ష్మీ మంగళవారం తెలిపారు. ఆమె తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ సాసర్ పిట్‌లలో నీటిని నింపుతున్నట్లు తెలిపారు. వేసవి నేపథ్యంలో ఎండ వేడిమి నుండి తట్టుకునేందుకు వన్య ప్రాణులకు సాసర్ పిట్‌లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. వన్యప్రాణులకు మినరల్స్ అందించేందుకు అటవీ ప్రాంతంలో సాల్ట్ లిక్స్ అచ్చులను అక్కడకక్కడ చెట్లకు వేలాడదీస్తామని, వన్యప్రాణులు వాటిని నాకటం వలన మినరల్స్ కొరత నుండి వన్యప్రాణులు బయటపడతాయని అన్నారు.

కార్మికులు, కూలీలు అప్రమత్తంగా ఉండాలి

సంరక్షణ చర్యలపై యాజమాన్యాలకు ప్రత్యేక ఆదేశాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యంలో కార్మికులు, వ్యవసాయ కూలీలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇన్‌ఛార్జ్ ఆఫీసర్, నరసరావుపేట సహాయ కార్మిక కమిషనర్ జి.ధనలక్ష్మీ సూచించారు. విపత్తుల నివారణ సంస్థ హెచ్చరికలకు అనుగుణముగా కార్మికుల రక్షణకు యాజమాన్యాలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలనే ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. కర్మాగారాలు, దుకాణాల్లో పనిచేసేవారు, భవన నిర్మాణ కార్మికులు, ఉపాధి హామీ కూలీలు, వలస కూలీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇప్పటికే పలు సూచనలు చేశామని పేర్కొన్నారు. కార్మికుల పని గంటల్లో మార్పులు చేసి పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ వసతి కల్పించాలని సూచించారు. వైద్య సిబ్బందితో సమన్వయం చేసుకొని ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఐవి ఫ్లూయిడ్స్, అత్యవసర మందులు సమకూర్చుకోవాలని, మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కార్మికుల పని గంటలలో మార్పులు చేయాలని, డిహైడ్రేషన్ నివారణ మార్గాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వృద్ధులు, చిన్నారులు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయట రాకుండా ఇంటికి పరిమితం కావాలని సూచించారు.

రేషన్ కార్డుదారులు 31లోపు ఈకేవైసీ చేయించుకోవాలి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

రేషన్ కార్డుదారులు ఈనెల ఈ నెల 31 లోగా ఈ కేవైసీ చేయించుకోవాలి శెరీన్ కాలనీ సచివాలయ వీఆర్వో నాగేండ్ల వెంకట్రావు మంగళవారం సూచించారు. శెరీన్ కాలనీ సచివాలయ పరిధిలోని 10, 11వ వార్డులకు సంబంధించి మొత్తం 900 కార్డులుండగా, అందులో 268 కార్డులు ఈకేవైసీ పూర్తికాలేదన్నారు. సమయం తక్కువ ఉన్నందున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారాలు సెలవు రోజులలో కూడా ఈకేవైసీని సచివాలయంలో చేస్తారని తెలిపారు.

వార్డుల్లో కాకుండా విశ్రాంతి గదుల్లో ఏసీలా?

3 నెలల్లో 7 కాన్పులేనా? - నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బదిలీ వేటే : డిసిహెచ్ఎస్

ప్రజాశక్తి-ఈపూరు

వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న డిసిహెచ్ఎస్ డాక్టర్ బి.వి రంగారావు

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్య సిబ్బందిపై బదిలీ వేటు తప్పదని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ డిసిహెచ్ఎస్ బివి రంగారావు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్లను పరిశీలించి అసంపూర్తి సంతకాలు ఉండటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలల కాలంలో ఏడు కాన్పులే చేశారని, లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటూ పని పట్ల బాధ్యత లేకపోతే ఎలా అని అసహనం వ్యక్తం చేశారు. రోగుల వార్డు, కాన్పుల గదుల్లో ఏసీలు అమర్చకుండా వైద్యుల విశ్రాంతి గదులలో ఏర్పాటు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది స్థానికంగా నివాసం ఉంటూ ప్రభుత్వాసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా వైద్యమందించాలన్నారు. మందులు, రక్త పరీక్షలు, ఎక్సరే యంత్రాల పనితీరుపై ఆరా తీశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో మూడు ఏరియా ఆస్పత్రులు, ఏడు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల కొరతను అధిగమించేందుకు 23 మంది వైద్యుల నియామకం ప్రక్రియ పూర్తి దశకు చేరిందన్నారు. వినుకొండ, మాచర్ల సామాజిక ఆరోగ్య కేంద్రాలను వంద పడకల ఆసుపత్రి కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. గుండె నొప్పి రోగుల కోసం రూ.40 వేలు విలువ చేసే టేనెక్ట్ ప్లస్ ఇంజెక్షన్‌ను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో 117 ఇంజెక్షన్లు ఇచ్చామన్నారు. పాము, కుక్క కాటు ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ కె.హేమలత, వైద్యులు నిఖిత, రేణుకాదేవి పాల్గొన్నారు.

నవోదయ పరీక్షలో మండాది ఎంపిపి పాఠశాల విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షలో వెల్దుర్తి మండలం మండాది గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థి పేరుపోగు నిఖిల్ ప్రొవిజనల్ సెలక్ట్ అయ్యాడు. నిఖిల్‌ను హెచ్ఎం వివి రవికుమార్, ఉపాధ్యాయులు శివనాగరాజు, విద్యాకమిటీ సభ్యులు అభినందించారు.

డీఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : డీఎస్సీకి సిద్ధమవుతున్న పల్నాడు జిల్లాలోని అర్హులైన బీసి, ఈబిసి అభ్యర్థులకు ఆన్‌లైన్ ద్వారా ఉచిత శిక్షణ పొందుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం, సాధికారత అధికారి బి.శివనాగేశ్వరరావు మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. టెట్ క్వాలిఫై అయిన వారే శిక్షణకు అర్హులని, టిటిసి మార్కుల ఆధారంగా ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు. బయోడేటా, పదో తరగతి, టిటిసి మార్కులు జాబితా, టెట్ క్వాలిఫై మార్కుల జాబితా, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.లక్షలోపు ఉన్నవారే అర్హులని, ఆధార్, బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్సులు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు జతపరిచి దరఖాస్తు ఫారాలను శనివారం లోగా నరసరావుపేట, ప్రకాష్ నగర్‌లోని తిలక్ స్కూలు వద్ద గల జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ కార్యాలయంలో ఇవ్వాలని పేర్కొన్నారు. వివరాలకు కార్యాలయంలో లేదా 9441630075 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

బుగ్గవాగు నిల్వ సామర్థ్యం 7 టీఎంసీలకు పెంపునకు కృషి

ప్రజాశక్తి - రెంటచింతల

రెండు జిల్లాలకు సాగు, తాగునీరు అందించే బుగ్గ వాగు రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యాన్ని 3.4 టీఎంసీల నుంచి 7 టీఎంసీలకు పెంచాలని ప్రభుత్వం భావిస్తోందని, అందుకు అనుగుణంగా సమగ్ర ప్రాజెక్టు రిపోర్ట్ (డిపిఆర్)ను అధికారులు రూపొందించాలని ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు కోరారు. బుగ్గ వాగు రిజర్వాయర్ క్రస్ట్ గేట్లను మంగళవారం పరిశీలించిన ఆయన అధికారులతో పలు విషయాలపై చర్చించారు. 3300 ఎకరాల్లో ఉన్న రిజర్వాయర్ ద్వారా 11 లక్షల 17 వేల ఎకరాలకు సాగునీరు అందుతుండగా రిజర్వాయర్లో పూడిక పేరుకపోవడంతో నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోయిందని చెప్పారు. 1967లో కాల్వకు సాగు నీటిని విడుదల చేశారని, అప్పట్లో ఏర్పాటు చేసిన క్రస్టు గేట్లు తుప్పు పట్టి మొరాయించడం వల్ల తరుచూ సాగునీటి విడుదలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని చెప్పారు. రిజర్వాయర్ చుట్టూ ఏడు కిలోమీటర్ల పరిధిలో కరకట్ట నిర్మించి బలోపేతం చేయడం, నిరుపయోగంగా ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ వాడుకులోకి తేవడం, తుప్పు పట్టిన క్రస్ట్‌గేట్ల స్థానంలో నూతన గేట్లు ఏర్పాటు వంటివి ప్రభుత్వ ప్రాధాన్యతలుగా తెలిపారు. దీనిపై గురజాల, మాచర్ల ఎమ్మెల్యేల నేతృత్వంలో ఒక ప్రతినిధి బృందం జల వనరుల శాఖ మంత్రిని కలవనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిసి చైర్మన్లు చావా రామారావు, యాగంటి రామారావు, డిఈ మురళీధర్‌రావు, లింగమూర్తి, ఏఈలు శివయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

డ్రెయినేజీ సమస్యను మంత్రి లోకేష్ పరిష్కరించాలి

రాజ్యసభ మాజీ సభ్యులు పి మధు

చిర్రావూరు గ్రామంలోని లైబ్రరీ సెంటర్ వద్ద మాట్లాడుతున్న పి మధు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని చిర్రావూరు గ్రామంలో రైతులు, గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకొని పరిష్కరించాలని, మాజీ రాజ్యసభ సభ్యులు పి మధు డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం చిర్రావూరు గ్రామంలోని రైతులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న మురుగునీటి సమస్య పై వివిధ ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లైబ్రరీ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మధు మాట్లాడుతూ మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి మండల విలీన గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని అన్నారు. ప్రధానంగా ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం పంట కాలువ వ్యర్ధాలతో మురుగునీటితో నిండిపోవడం వలన, పంట కాలువ క్రింద సాగు అయ్యే చిర్రావూరు గ్రామంలో పొలాలన్నీ చౌడు భూములుగా మారే పరిస్థితి దాపురించిం దన్నారు. తక్షణమే గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి, మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు, మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు మంత్రి నారా లోకేష్ చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు, దొంతి రెడ్డి వెంకటరెడ్డి, కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, సిఐటియు నాయకులు బూరుగ వెంకటేశ్వరరావు, కొట్టే కరుణాకర రావు, నాగ పోగు విజయరాజు, పౌర హక్కుల సంఘం నాయకులు జె శేషయ్య, సుబ్బారావు, రైతు సంఘం నాయకులు బొప్పన గోపాలరావు, పల్లపాటి సుబ్బారావు, శివయ్య, కే చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎక్కడా లేని విధంగా తాడేపల్లిలో మురుగు సమస్య

నాలుగో రోజు కొనసాగిన మాజీ ఎంపీ మధు పర్యటన

ప్రజాశక్తి- తాడేపల్లి

రాష్ట్రంలో ఎక్కడా లేని మురుగు సమస్యతో తాడేపల్లి పట్టణ ప్రజలు సతమతమవుతున్నారని మాజీ ఎంపీ పి మధు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని, లేదంటే ప్రత్యక్ష కార్యాచరణ కు దిగుతామని హెచ్చరించారు. మంగళవారం తాడేపల్లి బైపాస్ రోడ్డు హెచ్ పి పెట్రోల్ బంక్ నుండి బకింగ్ హోమ్ కెనాల్ వరకు ఆయన అపార్ట్మెంట్ వాసులతో కలిసి పర్యటన చేశారు. ఎవరిని కదిలించిన దుర్గంధంతో తాము ఉండలేకపోతున్నామని ఆయన ముందు వాపోయారు. మురుగు కాలవలు మొత్తం మూసివేసి, 60 అడుగుల దూరంలో ఒకచోట చెత్త వెలికి తీయడానికి ఖాళీ ఉంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి డిజైన్ తాను ఎక్కడ చూడలేదని చెప్పారు. దీనివల్ల కాలువ మధ్యలో పెద్ద ఎత్తున చెత్త పేరుకుపోయి మురుగు బయటకి పోక ఎగదన్ని రోడ్డు మీదకు, ఇళ్లల్లోకి వస్తున్న విషయాన్ని గమనించారు. మంచినీటి ట్యాప్ ల ద్వారా వస్తున్న నీరు తాగటానికి వీల్లేకుండా పోయిందని స్థానికులు అయిపోయారు. మురుగుతో కలిసి మంచినీళ్లు ఇళ్లల్లోకి వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. క్రిస్టియన్ పేట చర్చి సమీపంలో ఉన్న కనకదుర్గ దేవాలయానికి సంబంధించిన భూమిలో రైతు బజార్ ఏర్పాటు చేయాలని, ఈ సమస్యపై మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించాలని కోరారు. అక్కడనుండే ఆయన సమస్యను కమిషనర్ కు వివరించటానికి ప్రయత్నించారు. ఆయన అందుబాటులోకి రాలేదు. తాడేపల్లి, విలీన గ్రామాల్లో ఉన్న మురుగు సమస్యను వెంటనే పరిష్కరించాలని ఈనెల 28వ తేదీ మంగళగిరి కమిషనర్ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి సమస్యలతో కూడిన మెమోరాండంను అందజేస్తామని తెలిపారు. చెప్పారు. కార్యక్రమంలో జొన్నవిత్తుల శేషయ్య, నాయకులు వై నేతాజీ, బురుగా వెంకటేశ్వర్లు, పల్లె కృష్ణ, దొంతి రెడ్డి శ్రీనివాస్ కుమారి, బొబ్బిలి రామారావు పాల్గొన్నారు.

అపార్టుమెంట్ వద్ద నిర్వహించిన సమావేశంలో పి.మధు

అపార్ట్‌మెంట్ సెల్లార్ లోకి మురుగునీరు

పట్టించుకోని అధికారులు

అపార్ట్మెంట్ సెల్లార్ లోకి మురుగునీరు వచ్చి చేరటం ఎక్కడైనా చూడకపోతే, తాడేపల్లి పెట్రోల్ బంకు పక్కన గల దుర్గా అపార్ట్మెంట్ కి రమ్మంటున్నారు నివాసులు. డ్రైనేజీ లో నుంచి వచ్చిన మురుగునీటిలోనే తమ రాక పోకలు సాగించాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లల్ని బైటికి పంపించాలంటే భయమేస్తుందని వాపోయారు. మంగళవారం ఆ ప్రాంతానికి వచ్చిన మాజీ ఎంపీపీ మధుకి సమస్య పరిష్కారానికి మీతో కలిసి వస్తామని ముందుకు వచ్చారు. మురుగునీరు షెల్లారులోకి రావడంతో విపరీతమైన దుర్వాసన వెదజల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ కు సమస్యను దష్టికి తీసుకెళ్లిన ఆయన స్పందించడం లేదని మధు ముందు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. ఇంజనీరింగ్ అధికారులు తమ మురుగు సమస్యను పరిష్కరించమంటే అపార్ట్మెంట్ ఎత్తు పెంచమని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత మంత్రి నారా లోకేష్ పాదయాత్ర సందర్భ ంగా ఈ ప్రాంతానికి వచ్చిన సందర్భంగా ఆయన దృష్టికి సమస్యను తీసుకెళ్లితే పరిష్కారం చేస్తానని ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 28వ తేదీ మంగళగిరి కమిషనర్ కార్యాలయం వద్దకు అర్జీతో తరలివస్తామని దుర్గ ఎంక్లేవ్ అపార్ట్మెంట్ వాసులు మధుకి చెప్పారు.

సౌందర్య కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడుతున్న రమాదేవి

సౌందర్య మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి డిమాండ్

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సౌందర్య చావుకు కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఎంటి ఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన కుక్కమళ్ళ సౌందర్య కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆడపిల్లలపై అఘాయిత్యాలు పెరిగాయని అన్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న సౌందర్య భర్త రాజు దుర్మార్గంగా సౌందర్యను హతమార్చి, ఆత్మహత్యగా చిత్రీ కరించారని స్థానిక మహిళలు, గ్రామస్తులు చెప్పడం బాధా కరమైన విషయమని అన్నారు. పుట్టింటి నుండి డబ్బు తీసుకు రమ్మని, భార్య సౌందర్యను వేధించడమే కాక చిత్రహింసలకు గురి చేసి, ఇంతటి దుర్మార్గానికి వడికట్టాడని ఆమె అన్నారు. సౌందర్య మృతికి భర్త రాజు తో పాటు, మామ పాత్ర కూడా ఉండబట్టే దారుణం జరిగిందని అన్నారు. భార్య సంపాదన పై ఆధారపడి పని పాట లేక ఆవారాగా తిరిగే సౌందర్య భర్త రాజును, మామను కఠినంగా పోలీసులు శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. రాజధాని ప్రాంతానికి కూతవేటు దూరంలో ఉన్న కుంచనపల్లిలో మహిళలపై ఇలాంటి దారుణాలు జరగటం దుర్మార్గమని, భార్యల సంపాదన పై ఆధారపడి జీవించే మగవాళ్లు తాగుడుకు బానిసలై మహిళలను హింసించే ఘటనలు పునరావృతం కాకుండా కేరళ రాష్ట్రంలో వలె పోలీసులు మహిళలకు రక్షణ కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు దొంతి రెడ్డి శ్రీనివాస్ కుమారి, ఐద్వా తాడేపల్లి పట్టణ కార్యదర్శి పి గిరిజ, ఐద్వా తాడేపల్లి మండల కార్యదర్శి కొండపల్లి యశోద, ఎన్ శివ పార్వతి, కె శ్యామల, ఎం వెంకటరమణ పాల్గొన్నారు.

డాక్టర్ రమణకు ఉగాది పురస్కారం

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) విభాగంలో ప్రోగ్రాం అధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మండూరి వెంకట రమణకు ఉగాది పురస్కా రం లభించింది. హైదరాబాదులోని సామాజిక సాంస్కృతిక సేవా సంస్థ సర్వేజనా సుఖినోభవంతు 8వ వార్షికోత్సవం సందర్భంగా ఉగాది పురస్కారాలను అంద జేశారు వెంకట రమణ కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ విభాగం తరపున, వ్యక్తిగతంగాను సేవలు, విస్తృత కార్యక్రమా లు చేస్తున్నారు. ముఖ్యంగా స్వయం ఉపాధి రంగంలో మహిళలను చైతన్యవంతులను చేసే క్రమంలో కుట్టు మిషన్ శిక్షణ, ఎంబ్రా యిడరీ ప్రింటింగ్, జూటు బ్యాగుల తయారీ, చేతివృత్తుల ద్వారా వివిధ వస్తువుల రూపకల్పన, ఉచిత కంప్యూటర్ శిక్షణ, యోగ, మెడిటేషన్ శిక్షణ వంటి కార్యక్రమాలు నిరంతరం విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఆయన చేసిన సేవలకు గా, సమాజం పట్ల ఆయనకున్న అంకిత భావాన్ని గుర్తు ప్రశంసిస్తూ సర్వేజనా సుఖినోభవంతు సంస్థ ఈ ఉగాది పురస్కారాన్ని ప్రధానం చేసింది తెలంగాణ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, మాజీ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ జస్టిస్ చంద్రయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రమణకు అభినందనలు తెలియజేశారు.

టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా..

29 నుండి తెనాలిలో జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శన

ఏడు రోజులు నిర్వహించే పోటీలకు 18 కమిటీలు ఏర్పాటు

31 నుంచి ఏప్రిల్ 4 వరకు రైతు సెమినార్లు - విస్తృత స్థాయిలో వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతిష్టాత్మకంగా జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఒంగోలు జాతి యడ్ల బలప్రదర్శ నలో కర్ణాటక, తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున ఒంగోలు జాతి ఎడ్ల జతలు పాల్గొననున్నట్లు ఎన్ఆర్ఐ అగ్రిటెక్ వైస్ ప్రెసిడెంట్ కాకుమాను సాంబశి వరావు తెలిపారు. మంగళవారం సాయ ంత్రం పోటీల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. . తెనాలి వ్యవసాయ మార్కెట్ కమిటి ప్రాంగణంలో నిర్వహిస్తున్న జాతీయ ఎడ్ల ప్రదర్శన, పశుపాల ప్రదర్శన ఏర్పాట్లను సోమవారం ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షించారని తెలిపారు. మార్చి 29న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం దినోత్సవం పురస్కరించుకుని మార్చి 29న మొదలుకుని ఏప్రిల్ 4 వరకు ఎడ్ల జతల బల ప్రదర్శన నిరవహిస్తున్నట్లు తెలియజేసారు. దేశంలోనే అతిపెద్ద ఎడ్లబల ప్రదర్శన పోటీలుగా ప్రాచుర్యం పొందాయని చెప్పారు. మార్చి 29న నిర్వహించబోయే పోటీలకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొననున్నట్లు తెలిపారు. ఏడు రోజులపాటు నిర్వహించే పోటీలకు కన్వీనర్‌గా వేమూరి నియోజకవర్గ ఎమ్మెల్యే నక్క ఆనందబాబు వ్యవహరిసా ్తరన్నారు. పూర్తిగా గ్రామీణ వాతావరణం నేపథ్యంలో నిర్వహిస్తున్నటువంటి పోటీల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా 18 కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. వచ్చిన పోటీదారులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. దివంగత పెమ్మసాని సాంబశివరావు మెమోరియల్ రైతు వ్యవసాయ వైజ్ఞానిక ప్రదర్శన ప్రాంగణంలో వివిధ రకాల స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రదర్శనలో విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల స్టాల్స్ ఎర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. యాగంటి సీడ్స్(కాంటెక్), నూజివీడు సీడ్స్, జువారి, పిపిఎల్, త్రిపో్క, మునార్ వంటి అగ్రిటెక్ ఉత్పత్తులను వైజ్ఞానిక ప్రదర్శనలో ఉంచుతున్నామన్నారు. అంతే కాకుండా కర్నూలు సీడ్స్, సహస్ర బయోటెక్ లు కూడా ప్రదర్శిస్తామని తెలిపారు. రోబో డ్రోన్స్, రైతు నేస్తం, మనగ్రామీణ వంటి వివిధ పంట ఉత్పత్తులను ప్రదర్శనలో ఎర్పాటుచేస్తున్నామన్నారు. విజయ డైరీ, విజ్ఞాన్ విశ్వ విద్యాలయం వ్యవసాయ ఇంజనీరింగ్, ఏపీఎంసి, డిసిసిబి, నాబార్డ్ వంటి సంస్థలు తయారు చెసిన ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచుతామన్నారు. ఆచార్య ఎన్జీ రంగ విశ్వవిద్యాలయం వ్యవసాయ ఇంజనీరింగ్ ఎక్విప్మెంట్ స్టోరేజి, హార్టీ కల్చర్, సెరి కల్చర్, సోలార్ ఎనర్జీ లాంటి ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలు ప్రదర్శిస్తూ వేలాది మంది రైతులకు వ్యవసాయ పరిజ్ఞానాన్ని అందించేందుకు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. అంతేకాకుండా మార్చి 31 నుంచి ఏప్రిల్ 4వరకు ఐదు రోజులపాటు ఆయా వ్యవసాయక ఉత్పత్తులు, ఆధునికీకరణ యంత్ర పరికరాలు, నూతన వంగడాలు వంటి వాటిపై రైతు సెమినార్లు నిర్వహిస్తామన్నారు. ఈ సెమినార్లకు విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ రంగం నిపుణులతో రైతులకు వ్యవసాయ పరిజ్ఞానాన్ని అందించనున్నట్లు తెలిపారు. అలాగే పోటీలు నిర్వహించే స్థలాన్ని ప్రముఖ వ్యాపారవేత్త కొత్తమాసు తులసీదాసు మెమోరియల్ ధర్మ క్షేత్రంగా, ఒంగోలు ఎడ్ల జాతి అందాలు, పాలపోటీలు జరిగే ప్రాంగణాన్ని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గడవర్తి సుబ్బయ్య మెమోరియల్ బృందా వనం ప్రాంగణంగా నామ కరణం చేశా మన్నారు. ఈ సమావేశంలో సోమవరపు నాగేశ్వరరావు, ముళ్ళపూడి వెంకట్, శాఖమూరి చలపతిరావు, ఈదర శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాకుమాను సాంబశివరావు

పోటీలకు సిద్ధమైన ధర్మక్షేత్రం

కంప్యూటరీకరణపై అవగాహన కల్పిస్తున్న నరసయ్య

కంప్యూటరీకరణపై సెమినార్

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్
వ్యవసాయ సహకార సంఘాల సభ్యులకు కంప్యూటరీకరణపై సెమినార్ నిర్వహించారు. సత్తెనపల్లి మండలం పాకాలపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అవగాహన కల్పించారు. సొసైటీ పర్సన్ ఇన్చార్జి ఎంవి నరసయ్య డిజిటల్ సాంకేతికత ఉపయోగించి సంఘాల నిర్వహణ ఇను సమర్థవంతంగా చేసుకునే మార్గాలను వివరించారు. కంప్యూటరీకరణ ద్వారా సంఘాల లావాదేవీలు పారదర్శకంగా ఉంటాయని, సభ్యులకు నేటి ఆధునిక వ్యవస్థలతో అనుసంధానం అవ్వడం ఎంతో ప్రయోజనకరమని వారు వివరించారు. ముఖ్యంగా లెక్కల నిర్వహణ, డేటా భద్రత, ఆన్‌లైన్ లావాదేవీల వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ అన్నదాత సాయిబాబు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

న్యాయవాదిని హత్య చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్
హైదరాబాద్‌లో న్యాయవాది ఇజ్రాయిల్ దారుణ హత్యకు నిరసనగా సత్తెనపల్లిలో న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులు బహిష్కరించారు. హైదరాబాద్‌లో రంగారెడ్డి న్యాయస్థానంలో న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్న ఇజ్రాయిల్ అనే న్యాయవాదిని దస్తగిరి అనే కరెంట్ పని చేసే వ్యక్తి దారుణంగా హత్య చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. న్యాయవాద పరిరక్షణ చట్టంనుఅమలు చేయాలని డిమాండ్ చేశారు.సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నికల అధికారి గుజ్జర్లపూడి మార్కొరావు అధ్యక్షతన న్యాయవాదులు విధులు బహిష్కరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు విజయ భాస్కరరెడ్డి, శ్రీని వాసరావు, విజయ్‌కుమార్, బి.ఎల్.చిన్నయ్య, మణిబాబు, చావా బాబురావు, శేషయ్య, నరసింహరావు, రామిరెడ్డి, సైదయ్య, హరినాథ్, షేక్‌జానీ ఖాజావలి, కరిముల్లా పాల్గొన్నారు.

ఈద్గా మైదానాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మంగళవారం ప్రకాష్ నగర్‌లోని ఈద్గాను పరిశీలించారు. రంజాన్ పండుగ రోజున ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో ఈద్గా మైదానంలో నమాజులు నిర్వహిస్తారని వారికి ఇబ్బంది కలుగకుండా, అవసరమైన మౌలిక వసతులను సమకూర్చాలని చెప్పారు. ఆ ప్రాంతంలో స్పెషల్ శానిటేషన్ వర్క్ చేపట్టాలన్నారు. అనంతరం చిలకలూరిపేట రోడ్డులోని డంపింగ్‌యార్డులో జరుగుతున్న పనులను పరిశీలించారు. త్వరగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వాసిరెడ్డి రవీంద్ర, గుత్తా అంకమ్మ చౌదరి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సమీక్ష

ప్రజాశక్తి - మాచర్ల
వేసవి కాలం దష్ట్యా ఏప్రిల్ నుంచి జూన్ వరకు నిర్వహించే ఉపాధి హామీ పనులపై ఎంపీడీవో ఫణికుమార్ అధికారులతో ఏపీవో నాగశ్రీనివాస్‌తో కలిసి తన కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పశువులకు నీటితొట్లు నిర్మించడం, సేద్యపు నీటి కుంటల పనులు పూర్తి చేయడం, పంట కాలువలు పునరుద్ధరించడం, చెరువులు కుంటలను సమగ్రంగా అభివృద్ధి పరచడం, ప్రతి కూలీకి రూ. 300 దినసరి వేతనం అందేలా చూడటం వంటి అంశాలపై అధికారులతో ఎంపీడీవో సమీక్ష నిర్వహించారు.

రూ.1.02 కోట్లతో అభివృద్ధి పనులకు చీఫ్ విప్ జీవీ శంకుస్థాపన

ప్రజాశక్తి - వినుకొండ
కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే మున్సిపాలిటీలకు ఎల్ఆర్ఎస్ నిధులు ఇవ్వడం, దానిలో భాగంగా వినుకొండ పట్టణానికి వచ్చిన రూ.3 కోట్ల అభివృద్ధి పనులకు మొత్తం లభిస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పట్టణ ప్రజల దాహార్తి తీర్చడం కోసం రూ.161 కోట్లు నాడు తీసుకుని వస్తే జగన్ ప్రభుత్వంలో దానిని కనీసం పట్టించుకోలేదన్నారు. వినుకొండ పురపాలక సంఘం పరిధిలోని 23, 31, 32 వార్డుల్లో రూ.1.2 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. సీసీ రహదారులు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. శిలాఫలకాలు ఆవిష్కరించి భూమి పూజ చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం వినుకొండ మున్సిపాలిటీ అభివృద్ధి పెద్దఎత్తున నిధులు మంజూరు చేసిందని, పురపాలక శాఖ మంత్రి నారాయణ సహ కారంతో వినుకొండ పట్టణానికి రూ.3 కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం రూ.కోటీ 2లక్షల 60వేల విలువైన పనులు ప్రారంభించామని.. జనవరి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఆంజనేయులు

28న ప్రజల సమస్యలు విన్నామని, స్వల్ప వ్యవధిలోనే పరిష్కారాలు చూపిస్తున్నామన్నారు. 32వ వార్డులో రెండు సీసీ రోడ్లకు డ్రైనేజీకి, రెండు డ్రైన్లకురూ. 28లక్షల పనులకు శంకుస్థాపనలు చేశామన్నారు. 23వ వార్డులో రూ.17.6 లక్షల పనులకు శంకుస్థాపనలు చేశామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ 30వేల పనులకు శ్రీకారం చుట్టారని, రూ.4వేల 800కోట్లలతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎం.మల్లికార్జునరావు, మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి, కమిషనర్ సుభాష్‌చంద్రబోస్, కౌన్సిలర్ వి. లింగమూర్తి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

31వ తేదిలోపు పన్ను చెల్లిస్తే 50శాతం వడ్డీ రాయితీ

మున్సిపల్ కమిషనర్ పర్వతినేని శ్రీధర్

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ:-ఈ నెల31వ తేదిలోపు పట్టణంలో ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్నులు చెల్లిస్తే 50శాతం రాయితి వర్తింస్తుందని పిడుగురాళ్ళ మున్సిపల్ కమిషనర్ పర్వతినేని శ్రీధర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు.మొదటి అర్థ సంవత్సరానికి జూన్ నెలాఖరులోపు రెండవ అర్థసం వత్సరానికి డిసెంబర్ నెలాఖారు లోపు పన్ను చెల్లిస్తే 2శాతం వడ్డీతో కలిపి చెల్లించవలిసి ఉంటుందని అయితే పన్ను చెల్లింపుదారుల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు పురపాలక సంఘాల్లో పేరుకుపోయిన పన్ను బకాయిల వసూలు మెరుగుపరిచేందుకు,ఆస్తిపన్ను,ఖాళీ స్థలాల పన్ను బకాయిలను ఈనెల 31లోపు ఒకేసారి ఏకమొత్తంలో చెల్లింపు చేస్తే వారికి వడ్డీ 50శాతం రాయితీ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం.46 ఉత్వర్వులు జారీ చేసిందని తెలిపారు. ఈ అవకాశాన్ని పిడుగురాళ్ళ పట్టణ ప్రజలు వినియో గించుకుని మీఆస్తి, ఖాళీ జాగా పన్ను బకాయిలను 50శాతం వడ్డీతో ఒకేసారి చెల్లించి పట్టణ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని పేర్కొన్నారు.

ప్రజల చూపు మరల్చటానికే ఎంపిపై నిరాధార ఆరోపణలు : యాగంటి

ప్రజాశక్తి - మాచర్ల :
అధికార అండతో విడుదల రజిని చేసిన తప్పులు ఇప్పుడు ఆమె తలకు చుట్టుకోవటంతో ప్రజల చూపు మరల్చటానికి ఎంపిలావు శ్రీకృష్ణదేవరాయలుపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మాచర్ల మాజీ మార్కెట్ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. మంగళవారం ఆయన యాగంటి విలేకర్లతో మాట్లాడుతూ మంత్రిగా ఉన్నప్పుడు రజనీ నియోజకవర్గంలో ఏ వ్యాపార స్థులని వదలలేదని, అంగన్వాడి కోడిగుడ్లు, చిక్కిలు దగ్గర నుంచి అక్రమ మైనింగ్ వరకు దోచుకున్నారని ఆరోపించారు. ఎన్నో అక్రమాలు, అన్యాయాలు, దౌర్జన్యాలు చేసిన నువ్వు ఈరోజున నిజాయితీ పరుడైన ఎంపి శ్రీకృష్ణదేవరాయలపై ఆరోపణలు చేయటం సిగ్గుచేటన్నారు. నిత్యం ప్రజలతో ప్రజల సమస్యలపై పాటుపడుతున్న మా ఎంపీ

మాట్లాడుతున్న యాగంటి మల్లికార్జునరావు

కృష్ణదేవరాయలను విమర్శించడం సరికాదన్నారు. చేసిన తప్పులకు చెంపలేసుకొని ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని యాగంటి సూచించారు. సమావేశం లో టిడిపి నాయకులు తిక్కకొండ. బ్రహ్మం, ఆంజనేయులు, బొట్టు కోటేశ్వరరావు, గోలి వెంకటేశ్వర్లు, సదా, బూత్ కన్వీనర్.వీరు కష్ణ, మస్తాన్, శివ పాల్గొన్నారు.

డ్రగ్స్ వద్దు బ్రో ఫ్లెక్సీలతో ర్యాలీ

ర్యాలీలో విద్యార్థులు, పోలీసులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
నరసరావుపేట మండలం లోని పెట్లూరివారిపాలెం గ్రామ పరిధిలోని ఏఎం రెడ్డి కళాశాల విద్యార్థులు - ఎన్ఎస్ఎస్ యూనిట్ -పోలీసు శాఖ సంయుక్తంగా కలిసి డ్రగ్స్ వద్దు బ్రో అంటూ ఫ్లెక్సీలతో నరసరావుపేట పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పల్నాడు రోడ్డు లోని చెక్‌పోస్ట్ నుండి పట్టణంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు, నత్య ప్రదర్శనలు చేస్తూ అవగాహన కల్పించారు. 1వ పట్టణ సిఐ ఎంవి చరణ్ మాట్లాడుతూ పోలీసులతో కలిసి చదువుకునే పిల్లల కొత్త మార్గాన్ని ఎంచుకొని ప్రజల్లోకి డ్రగ్స్ గురించి ఇంత వివరంగా చెప్పున్నారు. నరసరావుపేట పట్టణంలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా అరికట్టేందుకు పోలీస్‌శాఖ పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేశామన్నారు. కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ మల్లికార్జునరావు, డిప్లమో ప్రిన్సిపల్ డాక్టర్ కె. కష్టారెడ్డి పోలీసులు విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయాధికారి సత్యశ్రీకి డాక్టరేట్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
నరసరావుపేట 13వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయ అధికారి నేతి సత్యశ్రీ కి ఆంధ్ర విశ్వ విద్యాలయం పిహెచ్.డి పట్టా బహూకరించింది. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కాలేజ్ ఆఫ్ లా, ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.ఎస్ రాజశేఖర్ నుండి న్యాయ శాస్త్రంలో డాక్టరేట్ డిగ్రీని పొందారు. ఎన్. సత్యశ్రీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాలేజ్ ఆఫ్ లా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. సీతా మాణిక్యం పర్యవేక్షణలో పిహెచ్‌డి పూర్తి చేశారు. ఎన్నికలలో తప్పుడు సమాచారాన్ని బహిర్గతం చేయడం ఎన్నికలలో ప్రచారాలు, సాంకేతిక

డాక్టరేట్ అందుకుంటున్న న్యాయాధికారి సత్యశ్రీ

యుగంలో చట్టపరమైన, నైతిక సందిగ్ధతలు అనే అంశంపై ఆమె చేసిన పరిశోధనలకు గాను డాక్టరేట్ అందుకున్నారు.

పేద విద్యార్థులకు బాసటగా కె.ఎన్.ఆర్ విద్యా సంస్థలు

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ:-పేద విద్యార్థులకు బాసటగా ఉన్నత విద్యను అందించేందుకు కె.ఎన్.ఆర్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఉచితంగా ఎంసెట్ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు పిఎన్ఆర్ డిగ్రీ కళాశాల డైరక్టర్లు కోనేటి నరసింహారావు, బాడిశ మస్తాన్ రావు మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు.ప్రతి సంవత్సరం ఉచిత ఎంసెట్ శిక్షణ తరగతులు నిర్వహిస్తామని అన్నారు.25సంవత్సరాల అనభవం కలిగిన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ఎంతో మంది ఇంజనీర్లును,వైద్యులను మరియు ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులతో ఈ తరగతులు నిర్వహించబడునని తెలిపారు.గత సంవత్సరం 100మందికి పైగా విద్యార్థులకు ఉచితంగా శిక్షణ అందించామని సుమారు 70మందికి పైగా విద్యార్థులకు ఉచిత సీట్లు వచ్చాయని అన్నారు. ఈనెల 24వ తేది నుండి కొండమోడులో గల పిఎన్ఆర్ డిగ్రీ కళాశాల నందు తరగతులు ప్రారంభిస్తున్నామని అడ్మిషన్లు మెదలైనవని వారు తెలియజేశారు. వివరాలకు 9866249110, 9030562102, 7013665010 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

రామకృష్ణ సేవలు ఆదర్శం

ప్రజాశక్తి పెదకూరపాడు
ఎంపీడీవో పి రామకష్ణ సేవలు ఉద్యోగులకు సిబ్బందికి ఆదర్శమని కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సోమయాజులు, ఇఓపిఆర్డి శ్రీనివాసరావు మంగళవారం అన్నారు. రామకృష్ణ బాపట్ల శిక్షణ కేంద్రానికి బదిలీ అయ్యారు. ఆయనకు ఘన సత్కారం చేశారు. సన్మాన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, వెలుగు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పన్ను బకాయిల వడ్డీ పై 50 శాతం రాయితీ

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :
మాచర్ల పురపాలక సంఘం పరిధిలోని పన్ను బకాయిల వడ్డీపై 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు ప్రభుత్వం మంగళవారం జీవో విడుదల చేసినట్లు మున్సిపల్ కమీషనర్ డి.వేణుబాబు తెలిపారు. జీవో ప్రకారం ఇంటి పన్ను, ఖాళీ స్థలం పన్ను బకాయిలున్న యజమానులు ఏక మొత్తముగా ఈనెల 31వ తేదీలోపు బకాయిలు చెల్లించినట్లు అయితే వడ్డీపై 50 శాతం రాయితీని ఇస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగం చేసు కొని ఇంటి పన్ను, ఖాళీ స్థలం పన్నులతో బాటు నీటి పన్నులు గడువు తేదీలోపు చెల్లించి పట్టాణాభివృద్ధికి సహకరించాలన్నారు.

కంప్యూటరైజేషన్ గురించి వివరిస్తున్న అధికారులు

కంప్యూటరైజేషన్‌పై సభ్యులకు అవగాహన

ప్రజాశక్తి - యడ్లపాడు
ఎడ్లపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సంఘ సభ్యులకు కంప్యూటరైజేషన్ గురించి సంఘ పిఐసి పిటి, సంఘ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి శ్రీనివాసరావు అవగాహన కల్పించారు.అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025ను పురస్కరించుకొని రికార్డులను గురించి, సంఘ సభ్యులకు అందుబాటులో ఉన్న వివిధ సేవలను గురించి సభ్యులకు కంప్యూటర్ వివిధ ప్రయోజనాలను గురించి వివరించారు. ఏప్రియల్ ఒకటో తేదీ నుండి సంఘంలో డిజిటల్ లావాదేవీలు ఆన్లైన్ సేవలు అందుబాటులోకి వస్తాయని సంఘ సీఈఓ తెలియజేసినారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ: దర్శి శేషారావు

ప్రజాశక్తి పెదకూరపాడు
ప్రకతి వ్యవసాయంలో పంటలను సాగు చేయదలచుకున్న రైతులకు శిక్షణ తరగతులు పెదకూరపాడులో త్వరలో ఉంటాయని రాష్ట్ర అభ్యుదయ రైతు అవార్డు గ్రహీత, పెదకూరపాడు అభివృద్ధి వేదిక కన్వీనర్ దర్శి శేషారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ విపరీతంగా పంటలకు రసాయన మందులు పిచికారి చేయడం వల్ల దీర్ఘకాలిక వ్యాధులు వస్తున్నాయన్నారు. ఇళ్లవద్ద ఖాళీ స్థలాల్లో, డాబాలపై, పొలాల్లో కూరగాయలు ప్రకతి పద్ధతిలో పండించే విధానం, ఆహార పంటలపై శిక్షణ ఉంటుందన్నారు. కావున ఆసక్తి ఉన్న వారందరూ శిక్షణ కొరకు తమ పేరు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.8790682858 ను సంప్రదించాలన్నారు.

పిఏసిఎస్‌ల కంప్యూటరైజేషన్ వేగంగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలోని ప్రైమరీ అగ్రికల్చర్ క్రెడిట్‌సొసైటీల వివరాలతో పాటు క్రొత్తగా కమిటీ సభ్యుల వివరాల కంప్యూటరైజేషన్ ప్రక్రియను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం వెంటనే పూర్తి చేయాలని సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ తెలిపారు. మంగళవారం జేసీ అధ్యక్షతన జిల్లా కోఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరం(ఐవైసి)గా ప్రకటించిందని, దానికి అనుగుణంగా జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఐవైసి సంవత్సర వేడుకల కోసం లక్ష్యాలు, సమయపాలనతో కూడిన జిల్లా స్థాయి ప్రణాళికలు, వార్షిక కార్యాచరణతో కూడిన నెలవారీ క్యాలెండర్‌ను కమిటీ ఆమోదించింది. జిల్లాలో పీఏసీలు నాబార్డు రుణం ద్వారా అందించిన ఆర్థిక సహాయంతో నిర్మించిన మల్టీపర్పస్ గౌడన్లలో స్థానిక రైతులు పంట ఉత్పత్తులు నిల్వ చేసుకునేలా వ్యవసాయశాఖ, మార్కెటింగ్ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ గుంటూరు జిల్లాకు ఒకటి కేటాయించినట్లుగా నాబార్డ్ డిడియం జేసికి తెలియజేయగా, ఎక్కువ ఎఫ్‌పిఓలు మంజూరు అయ్యేలా చూడాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ వివిధ మండలాల్లో మహిళా పాడి సహకార సంఘం ఏర్పాటు కోసం 15 గ్రామాలను గుర్తించిందని , జాయింట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలో 101 ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాలు పనిచేస్తున్నాయని జేసీకి పశు సంవర్ధక శాఖ జె.డి నరసింహారావు తెలియజేశారు. జిల్లాలో ఆరు ఎఫ్ఎఫ్‌పిఓ పొలకంపాడు, చేబ్రోలు, గుంటూరు, దుగ్గిరాల, పొన్నూరు, కటేవరంకు ఎన్‌సిడిసి నుండి నిర్వహణ ఖర్చు ఐదు లక్షలు అందించటానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందనిమత్స్య శాఖాధికారి తెలిపారు. సమావేశంలో జిల్లా సహకార శాఖ అధికారి వీరాచారి, జిల్లా పంచాయితీ అధికారి నాగసాయి కుమార్, వ్యవసాయ శాఖ అధకారి ఎన్. వెంకటేశ్వర్లు వివిద శాఖల అదికారులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజా సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలో వచ్చిన ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంటిఎంసి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి కమిషనర్‌కు ఎమ్మార్వో కు వినతిపత్రాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ మంగళగిరి పరిధిలోని రూరల్ గ్రామాలను కార్పొరేషన్‌లో విలీనం చేశాక గ్రామాల్లోపారిశుధ్య సమస్య లు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. పంచా యితీలుగా ఉన్నప్పుడు దోమల మందు స్ప్రే చేసేవారు ఇప్పుడు కార్పొరేషన్‌లో విలీనం అయ్యాక ఒక్కసారి కూడా దోమల మందులు స్ప్రే చేయలేదు కొన్ని ప్రాంతాల్లో అయితే చెత్తను ఎత్తడం లేదన్నారు. గ్రామాల్లో సమస్యలు చెప్పుకోవడానికి గ్రామ సచివాలయాలు వద్దకు వెళితే మీరు ఏదైనా చెప్పాలన్న ఇవ్వాలన్నా మంగళగిరి మున్సిపల్ కమిషనర్ ఆఫీస్ వద్దకు వెళ్లి చెప్పుకోండి అంటున్నారని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వివిధ పోరంబోకు స్థలాల్లో ఆత్మకూరు నిమ్మగడ్డ రామ్మోహన్ రావు నగర్, వైయస్సార్ కాలనీ,కాజా పుల్లయ్య నగర్ లో ఇల్లు నిర్మించుకొని నివసిస్తున్నపేదలందరికీ తప్పనిసరిగా ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరారు అద్దె ఇంటిలో నివసిస్తున్న పేదలందరికీ మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిం చాలని అన్నారు.నూతక్కి గ్రామంలోని డిసిటిసి సొసైటీ భూములు సాగు చేసుకుంటున్నా 130 మంది పేద దళితు ల కుటుంబాలకు పట్టాదార్ పాస్ పుస్తకాలు లేని కారణంగా ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు, ఈమని అప్పారావు జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య, టౌన్ రూరల్ కార్యదర్శులు వీసం జవహర్ లాల్, వృద్ధంటి దుర్గారావు సీనియర్ నాయ కులు జె వి రాఘవులు ముసలి పకీరయ్య, రూరల్ నాయ కులు గడ్డం అజయ్ కుమార్, గండికోట బాబు వరప్రసాద్, దొసపాటి నరిసింహరావు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి, పెదనందిపాడు: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సిఐటియు) నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పెదనందిపాడులోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో మండల యూనియన్ సమావేశం సంఘం అధ్యక్షులు మర్రి లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ షమీ మాట్లాడుతూ జిల్లా పరిషత్ హై స్కూల్ లకు సంబంధించిన మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు గత ఎనిమిది నెలల నుంచి జీతాలు వేయటం లేదని తెలియజేశారు. కూరగాయలు, గ్యాస్ ఇతర సరుకు లకు సంబంధించిన బిల్లులు కూడా చెల్లించడం లేదన్నారు. వడ్డీలకు అప్పులు తెచ్చి ఏజెన్సీలు నడుపుతూ, తీవ్ర ఇబ్బం దులను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. గత సంవత్సరం నుంచి రాగి జావకు సంబంధిం చిన బిల్లులు కూడా పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. పాథమిక పాఠశాలలకు సంబంధించి ధరలు పెరిగిన నేపథ్యంలో విద్యార్థికి రూ15లకు పెంచాలని కోరారు. కార్యక్రమం లో యూనియన్ సభ్యులు టి అనూష, డి సుజాత, పి రాధ, టి లలిత కుమారి, కె శివలీల, ఎస్ జ్యోతికుమారి, వి అరుణ, కె విజయలక్ష్మి, సిఐటియు నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, కొత్త వెంకట శివరావు, జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, దేవరకొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు షేక్ షమీ

మున్సిపల్ వేలం పాట మరోసారి వాయిదా

ప్రజాశక్తి తెనాలి : పట్టణంలోని కబేళా, ఫ్రూట్ మార్కెట్, సత్యనారాయణ పార్కులోని ఫుడ్‌కోర్ట్, సైకిల్ స్టాండ్‌కు వేలం పాటలు మంగ ళవారం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సి పల్ కమిషనర్ బి.శేషన్న అధ్యక్షతన రెవెన్యూ ఆఫీసర్ రాం ప్రసాద్ నిర్వహించారు. ఇప్పటికే రెండుసార్లు నిర్వహించిన వేలం పాటలు మరోసారి వాయిదా పడ్డాయి. దీనిపై కమిష నర్ మాట్లాడుతూ ఈనెల 13న ఓ దఫా వేలం పాటలు నిర్వహించామని, అయితే వ్యాపారులు పాల్గొనలేదని, ఫలి తంగా మంగళవారం మరో మారు వేలం నిర్వహించా మన్నారు. ఈ దఫా పాటదారులు పాల్గొన్న ప్పటికీ మునిసి పల్ ఆర్థిక అవసరాలకు అనుగుణంగా ఆదాయం వచ్చే సూచన లు లేకపోవడంతో మరలా వేలం వాయిదా వేసి నట్లు చెప్పారు. తిరిగి ఎప్పుడు నిర్వహించేది త్వరలోనే ప్రక టిస్తామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ వి.లక్ష్మీపతి, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎంటీఎంసీలో 8వ రోజు స్వచ్ఛ-మంగళగిరి

ప్రజాశక్తి మంగళగిరి

స్వచ్ఛ-మంగళగిరి కార్యక్రమాన్ని ఎనిమిదవ రోజు అయిన మంగళవారం మంగళగిరి పట్టణంలోని ఇస్లాంపేట, తాడేపల్లి పట్టణంలోని 8వ సచివాలయం పరిధిలో నిర్వహించారు. స్వచ్ఛ మంగళగిరి ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. వార్డులలో చెత్త తొలగించడంతో పాటు డ్రైనేజీలలో పూడిక తీశారు. రోడ్ల వెంబడి ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో ఎంటీఎంసీ కమిషనర్ ఎంటీఎంసీ కమిషనర్ యస్. అలీం బాషా, అదనపు కమిషనర్ కె శకుంతల,డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, మాజేటి సూర్య వేణుగోపాల కష్ణ తదితరులు పాల్గొన్నారు.

మల్లేశ్వరుని హుండీలు లెక్కింపు

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలోని శ్రీమల్లేశ్వర స్వామివారి హుండీల లెక్కింపు మంగళవారం జరిగింది. ఆలయ ఉపకమిషనర్ గోగినేని లీలాకుమార్ మాట్లాడుతూ గడచిన 109 రోజులకు కానుకల ద్వారా ఆదాయం రూ.58,03,497, అన్నదానం హుండీ ద్వారా రూ.2,89,270 వచ్చిందనీ, బంగారం 0.054.300, వెండి0.438.000 గ్రామాలు విదేశీ కరెన్సీ ఆస్టేలియా 20 డాలర్ల, యు.ఎస్.ఎ 139 డాలర్లు, ఇంగ్లాండ్ 10 పౌండ్లు, నేపాల్ 130 రూ. ఇండో నేషియా 5000రూ వచ్చిందని తెలిపారు. హుండీల లెక్కింపునకు దేవదాయ శాఖ పర్యవేక్షణాధికారిగా కాజ గ్రూపు దేవస్థానముల కార్యనిర్వహణాధికారి పుణ్యాల వెంకటరెడ్డి వ్యవహరించారు. కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు పెదకాకాని శాఖ మేనేజరు సువర్ణరాజు సిబ్బంది, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

న్యాయవాది హత్యకు నిరసనగా విధుల బహిష్కరణ

ప్రజాశక్తి తెనాలి

న్యాయవాది హత్యకు నిరసనగా తెనాలి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం విధులు బహిష్కరించారు. కోర్టు భవనాల వద్ద నిరసన

వ్యక్తం చేశా రు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బేతాళ ప్రభాకర్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఎల్బీ నగర్ బార్ అసోసియేషన్ సభ్యుడైన సీనియర్ న్యాయవాది ఇ.ఇశ్రా యేలును పట్టపగలు అత్యంత దారుణంగా దుండ గులు హత్య చేశారన్నారు. న్యాయవాదులకే రక్షణ లేకుంటే సామా న్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలన్నారు. సీనియర్ న్యాయవాదులు తాడిబోయిన శ్రీనివాసరావు, గుమ్మడి రవిరాజ్ మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులు, హత్యలు పరిపాటిగా మారాయన్నారు. ఇశ్రాయేలు హత్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించి, ఇలాంటి చర్యలు పునరావతం కాకుండా న్యాయవాదులకు రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమం లో న్యాయవాదులు మద్ది మల్లికార్జున రావు, కామినేని చిన్న, జి పుణ్యవతి, కనపర్తి బెన్హర్, కొమ్ము అబ్రహాం లింకన్, గుంటూరు శ్రీను పాల్గొన్నారు.

ముగిసిన జాతీయ వర్క్ షాప్

ప్రజాశక్తి - ఏఎన్‌యు : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళా శాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నాలజీస్ అనే అంశంపై ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ వర్క్ షాప్ మంగళవారం తో ముగిసింది. సదస్సుకి విచ్చేసిన మంజునాథ కులకర్ణి హైబ్రిడ్ ఎలక్ట్రికల్ వెహికల్స్, బ్యాటరీ సెలక్షన్స్ అండ్ సిములేషన్స్, మోడలింగ్ ఆఫ్ ఎలక్ట్రికల్ వెహికల్ ఛార్జిం గ్ సిస్టమ్స్ అనే అంశంపై పార్టిసిపెంట్స్‌తో హాండ్స్ ఆన్ ఎక్సురిమెంట్స్ కండక్ట్ చేశారు. ముగింపు కార్యక్రమానికి అతిధులుగా అసిస్టెంట్ ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎం. గోపికష్ణ, డాక్టర్ డి. చంద్రమౌళి పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ డాక్టర్ సి. హెచ్. రవికుమార్, కోశాధికారి సిహెచ్ పుణ్యశేఖర్, విభాగపు కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.వి. ఉమామహేశ్వరి, డాక్టర్ ఆర్.ఎస్ శ్రీనివాస్, డాక్టర్ వి.డి. రాజాజీ, టెక్నీ షియన్స్ పి.ఎన్.డి.వి ప్రసాద్, బి .అజయ్ బాబు, మనో హర్, విద్యార్థులు పాల్గొన్నారు.

రైల్వే గేటుకు మరమ్మతులు

ప్రజాశక్తి దుగ్గిరాల : దుగ్గిరాల రైల్వే స్టేషన్ కు దక్షిణం వైపున ఉన్న రైల్వే గేటు మరమ్మత్తుల నిమిత్తం రెండు రోజులు మూసి వేయునట్లు రైల్వే శాఖ అధికారులు తెలియజేశారు. బుధ, గురువారాల్లో గేటుకు మరమ్మత్తులు నిర్వహించ నున్నారు. మూడో లైన్ కూడా ఇక్కడ పూర్తి కావడంతో మరమ్మత్తులతోపాటు గేటు పరిధిని కూడా పెంచ నున్నారు. ఈ మార్గం ద్వారా ప్రయాణించేవారు రెండు రోజులపాటు ప్రత్యామ్నాయ మార్గం ద్వారా ప్రయాణించాలని వారు తెలిపారు.

ఉగాది ఉత్సవం కవితల పోటీల్లో విజేత ఆళ్ళ

ప్రజాశక్తి తెనాలి

ఉగాది కవితలు పోటీలలో పట్టణానికి చెందిన కవి ఆళ్ల నాగేశ్వరరావు విజేతగా నిలిచారు. ఈనెల 20న విజయవాడకు చెందిన వాగ్దేవి కళాపీఠం, కవన వేదిక సం యుక్తంగా రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఉగాది ఉత్సవం అంశంపై పద్య, వచన కవితల పోటీలకు ఆళ్ళ నాగేశ్వరరావు రాసి పంపిన 'వసంత ఋతు శోభ' (నాడు...నేడు) కవిత ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ఆసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యుగంధరాచార్యులు తెలిపారని, పంపిన ధ్రువీ కరణ పత్రాన్ని వాట్సప్ వేదికగా అందుకున్నట్లు ఆళ్ల తెలిపారు.

కరువు భత్యము పిఆర్‌సి కమిటీని త్వరగా నియమించాలని

ప్రజాశక్తి చేబ్రోలు

ఉపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, రావలసిన కరువు భత్యము, పిఆర్‌సి కమిటీని త్వరగా నియమించాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ పక్షాన కోరడం జరిగిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఖయ్యూం భాషా, రాష్ట్ర అధ్యక్షులు డి.సురేష్‌కుమార్ ఓ సంయుక్త ప్రకటనలో కోరారు. కమిటీ నియమించే వరకు మధ్యంతర భృతిని ప్రకటించాలని ఎపిటిగిల్డ్ డిమాండ్ చేస్తుందని తెలిపారు. నూతన సంవత్సరాది ఉగాది కానుకగా పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం, మధ్యంతర భృతి, ఎయిడెడ్ ఉద్యోగ స్తులకు ఆరోగ్యకార్డులు మంజూరు చేయాలని కోరారు.

ఉరుసు మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - పెదకాకాని మండల కేంద్రమైన పెదకాకానిలోని హజరత్ సయ్యద్ బాజి షహీద్ అవులియా బాబా వారి 537వ ఉరుసు మహోత్సవమునకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దర్గా వక్ఫ్ బోర్డ్ ఇన్ స్పెక్టర్ కె.ఎస్ ముక్తర్ బాషా అన్నారు. మంగళవారం దర్గా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే పేరు గాంచిన దర్గాలలో ఒకటైన బాజి బాబా దర్గా ఉరుసు సందర్భంగా దేశ నలుములల నుండి భక్తులు వస్తారని వారి సౌకర్యం తాగునీరు, పారిశుద్ధ్యం వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామన్నారు. ఈ ఉరుసు మహాత్సవానికి మండలంలోని వైద్య, విద్యుత్, పంచాయితీ,రెవెన్యూ, పోలీసుశాఖల వారి సహకారంతో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

ఫైలేరియా వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

ఫైలేరియా వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి గణపతినగర్ ఇందిరానగర్ యూపీహెచ్సీలోరి హెల్త్‌సెంటర్ పరిధిలో బోదకాలు వ్యాధి గ్రస్తులకు ఫైలేరియా వ్యాధి గురైన అవయవాన్ని శుభ్రపరచుకునేందుకు ఉచితంగా వస్తువులు, మందులు పంపిణీ చేశారు. మలేరియా డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు సహాయ మలేరియా అధికారి రాజు నాయక్ హాజరై రోగులకు వస్తువులు, మందులు పంపిణీ చేశారు. హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూష ఫైలేరియా వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోగులు వ్యాధికి గురైన శరీర భాగాలను ఎలా సంరక్షించుకోవాలి, శుభ్రపరచుకోవాలి విషయాలను అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎయిమ్స్ వైద్యులు డాక్టర్‌భరత్, డాక్టర్ సంహిత్, మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీమన్నారాయణ, సూపర్వైజర్లు సాగర్, సైదులు, హెల్త్ అసిస్టెంట్ కడియం శ్రీనివాసరావు, ఆశాలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మస్తాన్‌రావు కుటుంబం

ప్రజాశక్తి మంగళగిరి

కుటుంబ సభ్యులతో మంత్రి లోకేష్‌ను కలిసిన పితాళ్ల మస్తాన్

మంగళగిరిలోని పిఈపిఎల్ అధినేత, ప్రముఖ వ్యాపార వేత్త, తెలుగుదేశం పార్టీ నేత పితాళ్ళ మస్తాన్ రావు కుటుంబ సభ్యులతో కలిసి ఐటీ విద్యాశాఖ మంత్రి స్థానిక ఎమ్మెల్యే నారా లోకేష్‌ను ఉండవల్లిలోని నివాసంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కుటుంబ యోగక్షేమాలను లోకేష్ అడిగి తెలుసుకున్నారని మస్తాన్‌రావు తెలిపారు. పిఈపిఎల్ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను లోకేష్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. కార్యక్రమంలో కటారిశ్రీను, తోట శ్యాము, తారక్ పాల్గొన్నారు.

అర్ధగంటలోపు పార్కింగ్ ఫీజు లేదు

ప్రజాశక్తి-గుంటూరు : కమర్షియల్ సంస్థల్లో పార్కింగ్ ఫీజుల వసూళ్లపై రాష్ట్ర ప్రభుత్వం నూతన మార్గదర్శకాలు జారీ చేసిందని నగర కమిసనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం కమిషనర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గుంటూరు నగరంలోని సినిమా హాల్స్, కమర్షియల్ కాంప్లెక్స్‌లలో పార్కింగ్ చేసిన 30 నిమిషాల లోపు పార్కింగ్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని, అదే విధంగా 30 నిమిషాల నుండి 1 గంట లోపు ఏదైనా వస్తువు కొనుగోలు చేసిన బిల్లు ఉంటె ఫీజు అవసరం లేదన్నారు. 1 గంటకు మించి సమయం గడిపిన వారు పార్కింగ్ ఫీజుకు మించి కొనుగోలు చేస్తే పార్కింగ్ ఫీజు చెల్లించాల్సిన అవసరంలేదన్నారు. ఆయా ఫీజుల వసూళ్ళు, ప్రభుత్వ మార్గదర్శకాలపై గుంటూరు నగరంలోని కమర్షియల్ సంస్థలకు నోటీసులు జారీ చేస్తామని, అతిక్రమించిన సంస్థలను సీజ్ చేస్తామన్నారు.

1 నుండి ప్లాస్టిక్ నిషేధం అమలు

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరంలో ఏప్రిల్ 1 నుండి ఒకసారి ఉపయోగించే ప్లాస్టిక్ నిషేధం పక్కాగా అమలు చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలుపై ఛాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ సభ్యులు, హోల్‌సేల్ వ్యాపారస్తులు, రిటైల్ వ్యాపారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి, ప్రజల అనారోగ్యానికి కారణం అవుతుందన్నారు. ఎన్నో రకాల కాన్సర్ల బారిన పడుతున్నారన్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సింగల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. నిషేధం అమలుపై నగర ప్రజలకు అవగాహన కల్పించాలని, దానికి వ్యాపారస్తుల సహాయ సహకారాలు కావాలన్నారు.సమావేశంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు యేల్చూరి వెంకటేశ్వర్లు, సి.యం.హెచ్.ఓ డాక్టర్ అమతం, సి.పి రాంబాబు పాల్గొన్నారు.

నాట్యాచార్యుడు రాజేష్‌కుమార్‌కు తెలుగు కళా సమితి ఆహ్వానం

ప్రజాశక్తి-గుంటూరు : అమెరికాలోని న్యూజెర్సీకి చెందిన తెలుగు ఫైన్‌ఆర్ట్స్ సొసైటీ వారి తెలుగు కళాసమితి నుండి గుంటూరుకు చెందిన ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యుడు, రుద్ర కళాక్షేత్రం సంస్థ ప్రచార్యులు మాచిరాజు రాజేష్‌కుమార్‌కు అమెరికాలో ఏప్రిల్ 12న నిర్వహించే ఉగాది సంబరాలకు ఆహ్వానం అందింది. ఈసందర్భంగా రాజేష్‌కుమార్ మాట్లాడుతూ న్యూజెర్సీ నగరంలో దశాబ్దాలుగా కళలు, సాహిత్య, సాంస్కృతిక రంగాలలో తెలుగు వారి కోసం కృషి చేస్తున్న తెలుగు కళాసమితి ద్వారా ఆహ్వానం అందుకోవటం గర్వంగా ఉందన్నారు. కూచిపూడి నాట్య కళ ప్రాశస్త్యంపై తాను ఉపన్యాసించడంతో పాటు రెండవ రోజు కూచిపూడి పై విద్యార్థిలకు కార్యశాల నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా రాధా మాధవ రసరంజని షేక్ ఖలీల్ సంగీత నాటక అకాడమీ సభ్యులు వేదాంతం రామలింగశాస్త్రి, సాయి మంజీరా కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ డాక్టర్ కాజా వెంకటసుబ్రహ్మణ్యం రాజేష్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

సాఫ్ట్‌వేర్ రంగంలో ధోరణులపై మలినేనిలో అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న వాసుదేవ

మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం బి.టెక్ సిఎస్ఇ మూడవ సంవత్సరం విద్యార్థులకు వాల్మార్ట్ యుఎస్‌లోని టెక్నాస్ సీనియర్ సాఫ్ట్‌వేర్ మేనేజర్ ఎం.వాసుదేవ 'సాఫ్ట్వేర్ ఇంజినీరింగ్ అండ్ ఇండస్ట్రీ బెస్ట్ ప్రాక్టీసెస్‌లో ఎమర్జింగ్ ట్రెండ్స్' అనే అంశంపై అతిథి చర్చలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రతి విద్యార్థి వేగంగా మారుతున్న సాఫ్ట్‌వేర్ రంగంతోపాటు నేటి సాంకేతిక అంశాలు, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ యొక్క సమగ్ర, నిరంతర మూల్యాంకన అంశాలపై పట్టు సాధించి, క్లౌడ్ కంప్యూటింగ్ అండ్ సెక్యూరిటీ ఫస్ట్ మెథడ్స్ గురించి పరిశోధన చేయాలన్నారు. డీన్ ఆఫ్ అడ్మిషన్స్ పి.రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి స్వీయ క్రమశిక్షణపై దృష్టి పెట్టాలన్నారు. మలినేని చైర్మన్ డాక్టర్ ఎం.పెరుమాళ్ళు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు కళాశాల ఏర్పాటు చేస్తున్న వివిధ సాంతిక కార్యక్రమాలను ఉపయోగించుకొని నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అప్పారావు, సీఎస్ఈ హెడ్ డాక్టర్ జి.రామస్వామి, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆస్తిపన్ను వడ్డీలో 50 శాతం రాయితీ

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరపాలక సంస్థకు ఆస్తి, ఖాళీ స్థల పన్నుల బకాయిలు ఈనెలాఖరులోపు ఏక మొత్తంగా చెల్లిస్తే వడ్డీలో 50 శాతం రాయితీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, గుంటూరు నగరంలోని పన్ను బకాయిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదుపాయం ఈఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే పన్ను వడ్డీతో చెల్లించిన వారందరికి కుడా వర్తిస్తుందని, సదరు వడ్డీలో 50 శాతం రాబోయే ఆర్థిక సంవత్సరం పన్నులకు జమ అవుతుందన్నారు. ఆస్తి పన్ను సగం చెల్లించి మిగిలిన బకాయిలున్న వారు కూడ ఈనెలాఖరులోపు ఏక మొత్తంలో చెల్లిస్తే వారికి కూడా వడ్డీ రాయితీ వర్తిస్తుందన్నారు. ఉగాది, రంజాన్ వంటి పండుగ, సెలవు రోజుల్లోనూ జిఎంసి మెయిన్ ఆఫీసు, సర్కిల్ కార్యాలయాల్లో క్యాష్ కౌంటర్లు పని చేస్తాయని తెలిపారు.

కొత్తపేట పోలీసులకు హిందూ ఫార్మసీ సిసి కెమెరాలు వితరణ

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు మంగళవారం కొత్తపేట పోలీస్ స్టేషన్ సిఐ ఎం.వీరయ్యకు 16 సిసి కెమెరాలకు సంబంధించిన ఉపకరణాలను అందజేశారు. సమాజ సేవ కార్పొరేట్ సంస్థల బాధ్యతగా భావిస్తూ సివిల్, క్రిమినల్ కేసులు త్వరిత గతిన దర్యాప్తు చేయటానికి ఉపయోగ పడతాయని కెమెరాలు అందచేస్తున్నట్లు తెలియజేశారు. ఈసందర్భంగా కళాశాల యాజమాన్యానికి సిఐ వీరయ్య ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎవన్ఇ శ్రీనివాసరెడ్డి, కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

సిఐకి సిసి కెమెరాలు అందచేస్తున్న కళాశాల యాజమాన్యం

మేయర్ రాజీనామాకు కౌన్సిల్ ఆమోదం

రాజీనామా ప్రక్రియ నిబంధనలకు విరుద్ధమంటూ వైసిపి వాకౌట్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు తన పదవికి రాజీనామా చేస్తూ పంపిన లేఖను జిఎంసి కౌన్సిల్ ఆమోదించింది. ఇన్‌చార్జి మేయర్ షేక్.సజీలా అధ్యక్షతన మంగళవారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. మేయర్ రాజీనామా ఆమోదమే ప్రధాన అజెండాగా సమావేశం నిర్వహించారు. అయితే సమావేశం ప్రారంభం కాగానే మేయర్ రాజీనామా ప్రకటించిన ఫార్మేట్, దానిని ఆమోదానికి పెట్టిన ప్రక్రియ మున్సిపల్ యాక్టు 1955 నిబంధనలకు విరుద్ధంగా ఉందంటూ వైసిపి సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు. సభలో తొలుత డిప్యూటీ మేయర్ వజ్రబాబు మాట్లాడుతూ మున్సిపల్ యాక్ట్ నిబంధనల ప్రకారం మేయర్ తన రాజీనామాను కౌన్సిల్‌లో పెట్టాలని, లేదా కౌన్సిల్ సెక్రెటరీకి లేఖ ఇవ్వాలని చెప్పారు. కానీ కలెక్టర్‌కు ఇచ్చారని, కలెక్టర్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోమని కమిషనర్‌కు పంపించారన్నారు. కమిషనర్ నిబంధనల విరుద్ధంగా కౌన్సిల్ ఏర్పాటు చేశారన్నారు. ఈ చర్యను వైసిపి సభ్యులు నిరశిస్తున్నామన్నారు. తర్వాత వైసిపి ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి, చంద్రగిరి ఏసురత్నం, కార్పొరేటర్లు సభ నుండి వాకౌట్ చేశారు. అనంతరం మిగిలిన టిడిపి , జనసేన కూటమి సభ్యులకు మెజారిటీ ఉండటంతో మేయర్ రాజీనామాను ఏకగ్రీవంగా ఆమోదించారు. కమిషనర్ మాట్లాడుతూ చట్ట ప్రకారమే రాజీనామా ఆమోదానికి చర్యలు తీసుకున్నామని చెప్పారు. మార్చి 15న మేయర్ మనోహర్‌నాయుడు తన రాజీనామా లేఖను కలెక్టర్‌కు పంపించారని, తదుపరి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తమకు పంపడం జరిగిందన్నారు. స్టాండింగ్ కమిటీ సభ్యులు కూడా ఈ విషయమై చర్చించి మేయర్ రాజీనామాను ఆమోదించడానికి అత్యవసర కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని కోరారన్నారు. సదరు అంశాలపై రిపోర్ట్ ప్రభుత్వానికి పంపామన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఇన్‌ఛార్జి మేయర్, కమిషనర్, ఇతర అధికారులు

ప్రభుత్వం ఈనెల 21న డిప్యూటీ మేయర్‌గా ఉన్న షేక్ సజిలాను నూతన మేయర్ ఎన్నిక జరిగే వరకు ఇంచార్జి మేయర్‌గా ఉండాలని ఉత్తర్వులు జారీ చేశారన్నారు. మంగళవారం కౌన్సిల్ సమావేశంలో మనోహర్ నాయుడు రాజీనామా ఆమోదించడం జరిగిందని, తదుపరి చర్యల కోసం ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదిక పంపుతామని తెలిపారు. సమావేశంలో గుంటూరు తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, గల్లా మాధవి, టిడిపి ఫ్లోర్ లీడర్ కోవెలమూడి రవీంద్ర, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో టిడిపి ఫ్లోర్ లీడర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ వైసిపి సభ్యులు వాకౌట్ చేయటం హాస్యాస్పదంగా ఉందన్నారు. రూల్స్ ప్రకారమే రాజీనామా ఆమోదం జరిగిందన్నారు. శాసన సభలో వారి నాయకుడు వాకౌట్ చేస్తుంటే, ఇక్కడ కార్పొరేటర్లు కూడా వాకౌట్ చేస్తున్నారని అన్నారు.

అంగన్వాడీలపై వేధింపులు ఆపకపోతే చలో కలెక్టరేట్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాతా శిశు సంరక్షణలో గౌరవ వేతనం తీసుకుంటూ విశేష సేవలు అందిస్తున్న అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు తగదని సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్ కుమార్ అన్నారు. నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డు లోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో మంగళవారం ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా కమిటీ సమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కెపి మెటిల్డా దేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక సందర్భాలలో అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు పాల్పడుతుందని ప్రస్తుతం రాజకీయ వేధింపులతో పాటు అధికారులు వేధింపులు కూడా తోడయ్యాయన్నారు. వీటికి నిదర్శనమే సత్తెనపల్లిలో అంగన్వాడి జ్యోతి ఆత్మహత్యాయత్నం, నకిరికల్లు మండలం పాపిశెట్టిపాలెంలో అంగన్వాడి ఫాతిమా ఆత్మహత్యలని ఆయా ఘటనలలో నిందితులపై ఇంతవరకు కేసులు నమోదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లీశ్వరి మాట్లాడుతూ ఒకవైపు వేధింపులు మరోవైపు యాప్ల లతో అంగన్వాడీలు పని ఒత్తిడికి గురవుతున్నారని దీనికి తోడు పిడి, సిడిపిఓ లు ఆకస్మిక తనిఖీల పేరుతో మరింత ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. అంగన్వాడీలు రోజువారీ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం సరఫరా చేస్తున్న చిక్కీలు, కోడిగుడ్లు, బాలామృతం, ఆకు కూరలు, ఆహారం తీసుకో వాలని చెబుతూ, మరోవైపు మాతాశిశు మరణాలు జరగకుండా ఉండేందుకు, సుఖ ప్రసవాల కోసం అవగాహన కల్పిస్తున్నారన్నారు. సాంకేతిక సమస్యలతో మొబైల్ ఫోన్లు

మాట్లాడుతున్న గుంటూరు విజయకుమార్

పని చేయక అంగన్వాడీలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. మరోవైపు అధికారులు యాప్‌లో పిల్లల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయకపోతే వేతనాలలో కోత విధిస్తా మంటూ బెదిరింపులకు పాల్పడడం తగదన్నారు. యాప్ లోపాల వలన వర్కర్లు కేంద్రంలో ఉన్నప్పటికీ లోకేషన్ స్థానికంగా చూపక పోవడంతో వివరాలు నమోదు కావడం లేదన్నారు. సమస్య గురించి పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. అదేవిధంగా 42 రోజుల పాటు చేసిన సమ్మె సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయా హామీల అమలు డిమాండ్ల సాధనకు అవసరమైతే కలెక్టరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఏ లక్ష్మీ ప్రసన్న, నిర్మల, సాయి, మాధవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

రజకులకు సామాజిక రక్షణ చట్టం కల్పించాలి

రాష్ట్ర కార్యదర్శి ఎం.భాస్కరయ్య

20,21 తేదీల్లో కొండపల్లిలో రాష్ట్ర మహాసభ జయప్రదానికి చేయాలని పిలుపు

ప్రజాశక్తి- తాడేపల్లి

రాష్ట్రవ్యాప్తంగా రజకులపై దాడులు దౌర్జన్యాలు నిత్యకృత్యంగా జరుగుతున్నాయని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం భాస్కరయ్య ఆందోళన వ్యక్తం చేశారు. వీటి నివారణకు రజకులకు సామాజిక రక్షణ చట్టం ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఉండవల్లి వీరనారి చాకలి ఐలమ్మ కళ్యాణ మండపంలో జరిగిన విస్తృత సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రజకుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం రజక వత్తిదారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, 50 సంవత్సరాలు దాటిన వారికి పింఛన్ మంజూరు చేయాలని, ఆదరణ 2 పథకం అమలు చేయాలని, వృత్తిదారులకు ఇతోధికంగా రుణాలు మంజూరు చేయాలని కోరారు. హైకోర్టు న్యాయవాది తుమ్మలపూడి శ్రీధర్ మాట్లాడుతూ నేటికీ గ్రామాల్లో రజక వృత్తిదారుల పట్ల వివక్ష కొనసాగటం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. లాండ్రి వృత్తిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేయాలని కోరారు. చెరువులపై రజకులకు పూర్తి హక్కులు

ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రజక ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కాకర్ల రాము మాట్లాడుతూ ఐక్యంగా వృత్తిదారులు పోరాటాలు నిర్వహించి తమ హక్కులు సాధించుకోవాలని కోరారు. రజక వృత్తిదారుల జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ సుబ్బారావు మాట్లాడుతూ ఏప్రిల్ 20, 21 తేదీల్లో ఎన్టీఆర్ జిల్లా కొండపల్లిలో జరిగే రజకవృత్తి దారుల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సంఘం రాష్ట్ర కోశాధికారి వల్లభాపురం వెంకటేశ్వరరావు, నాయకులు పి శ్రీనివాసరావు, టి శివయ్య, యు పార్థసారథి, మస్తాన్ రావు, కోటేశ్వరరావు, డి వెంకటేశ్వరరావు, టి సాంబశివరావు, ఎస్ శీను, డి వీరాంజనేయులు, ఏ శీను తదితరులు పాల్గొన్నారు.